29/3/56

No. H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

నంపుటి 9 : సంచిక 87
వేదీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : గురువారం
29—3—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100406 సంపాదకుడు: ఎన్. నర్సోత్తమరెడ్డి ఎం. ఏ:

అంతర్ రాష్ట్ర అమ్మకంపన్ను

హైద్రాబాద్, మార్చి 18: అంతర్ రాష్ట్రఅమ్మకంపన్ను ద్వారా 1954-55 లో రు. 15.75 లక్షలు 1955-56 లో రు. 6.95 లక్షలు హైద్రాబాద్ ప్రభుత్వం సేకరించినది.

ఒక్క బొంబాయి వ్యాపారస్తులనుండే పై మొత్తాలలో 1954-55 లో రు. 10.71 లక్షలు 1955-56 లో రు. 5.05 లక్షలు సేకరింపబడినవి.

బంగారం 1954-55 లో 17493 ఔన్సులు 1955-54 లో 16928 ఔన్సులు మనరాష్ట్రంలో ఉత్పత్తి అయినది. బంగారు ఉత్పత్తి హెచ్చింపు రెండవప్రణాళికలో రు. 2.5 కోట్లు హెచ్చింపబడగలవు.

కుటీర కొద్దిపెట్టుబడి పరిశ్రమలకు ప్రభుత్వసహాయం

ఆమోదింపబడిన బిల్లులోని ముఖ్యాంశాలు

హైద్రాబాద్, మార్చి 28

రాష్ట్ర శాసనసభ నేడు 1956 సంవత్సరపు కుటీర మరియు కొద్దిపెట్టుబడి పరిశ్రమలకు ప్రభుత్వ సహాయపుబిల్లును పరిశీలించి ఆమోదించినది. దీనిని ఆర్థికమంత్రి పూర్వంరాజప్రముఖు చేసిన ఆర్డినెన్సుస్థానే ప్రతిపాదించారు.

గత జనవరి 19 వ తేదీన రాజప్రముఖు జారీచేసిన ఆర్డినెన్సుస్థానే ఈబిల్లును ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ ప్రతిపాదించారు-

ఒక కుటుంబం రు. 10 వేలకు ఎక్కువ కాకుండా డబ్బుపెట్టుబడి పెట్టిన ప్రతిపరిశ్రమను కుటీరపరిశ్రమక్రింద ఈబిల్లు తీసుకుంటున్నది.

కొద్ది పెట్టుబడి పరిశ్రమ అనగా రు. 10 వేలకు తక్కువ లేకుండా రు. 5 లక్షలవరకువెచ్చించబడివిద్యుచ్ఛక్తిచేగాని లేకదాని నిర్వహింపబడుతూ 50 లేక నూటికిలోపు మనుష్యులతో నిర్వహింపబడుతున్న పరిశ్రమయని ఈబిల్లు నిర్వచనం.

ఈబిల్లుక్రింద పరిశ్రమ డైరెక్టరుగా ఒకఅధికారిని ప్రభుత్వంఏర్పరచవచ్చును. పరిశ్రమల మంత్రి ఎక్స్ అఫీషియోగా పదిమంది సభ్యులతో బోర్డు ఆఫ్ ఇండస్ట్రీస్‌ను గూడా ఏర్పాటుచేయవచ్చును. ప్రభుత్వం దీనికి అయిదుగురు సభ్యులను నామినేట్ చేస్తుంది. ఇందులో ఇరువురు అనధికార సభ్యులుంటారు. ఈ ఇరువురిలో ఒకరు కుటీర పరిశ్రమలకు, మరొకరు కొద్దిపెట్టుబడిపరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తారు. మిగతా అయిదుగురిలో హైద్రాబాద్ ఛేంబర్ ఆఫ్ కామర్స్‌నుండి ఒకరు హయిద్రాబాద్ శాసనసభ నుండి ముగ్గురు, హయిద్రాబాద్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌నుండి ఒకరు ఎన్నుకొనబడుతారు. ఈ చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం ఈపరిశ్రమ ప్రథమంలో ప్రతిపాదింపబడిన హయిద్రాబాదు మోటారు వాహనాల అమ్మకాలబిల్లు ఎలాంటిచర్చ లేకుండానే ఆమోదింపబడింది. వివాదాల లోబడే నూనెపై అమ్మకాల పన్ను విధింపుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తూవుంది.

హైద్రాబాదు రాష్ట్ర లఘు, కుటీరపరిశ్రమల సహాయబిల్లుకూడా అధికచర్చ లేకుండానే ఆమోదింపబడింది. దీనికి ప్రతిపాదింపబడిన సవరణలలో కొన్నింటిని ఉపసంహరించుకొనడమో, మరి కొన్నింటిని మంత్రి అంగీకరించడమో జరిగింది.

హైద్రాబాదువ్యవసాయాదాయపన్ను (సవరణ) బిల్లుకూడా నేడు ఆమోదింపబడింది. ప్రస్తుతం రూ. 5,000 కు మించిఉన్న వ్యవసాయంపైననే పన్ను విధింపబడుతున్నది. ఈ బిల్లు ననుసరించి ఈ పరిమితి రూ. 3,000 వరకు తగ్గించబడింది. ద్వితీయప్రణాళిక వ్యయానికై నిధులు సేకరించేటందుకు ఈ మార్పు చేయబడింది. వ్యవసాయాదాయపన్ను విధింపుకు కనీస పరిమితులను రూ. 5,000 నుండి తగ్గించాలని పన్నుల విచారణ సంఘం సిఫార్సు చేసియుండెను.

ఈ చట్టాన్ని అనుసరించి వసూలు కావలసినంతగా పన్ను రుసుములు వసూలుకావడంలేదనీ, రెండు కుటుంబకమతాలకంటే తక్కువగా నున్న కమతాలపై ఈ పన్ను విధించబడకుండా మినహాయింపుండాలనీ చర్చలసందర్భంలో సభ్యులు నూచించారు.

వ్యవసాయాదాయంపై పన్ను

కనీస పరిమితిని రూ. 3,000 కు తగ్గిస్తూ నిర్ణయం

హైద్రాబాద్, మార్చి 28

ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్, ప్రతిపక్ష సభ్యులు ప్రశంసనీయమైన పరస్పర సహకార భావాన్ని ప్రదర్శించినందున ఈరోజున రాష్ట్ర శాసన సభలు మూడు బిల్లులు ఆమోదింపబడి శాసనరూపం దాల్చినవి. వీటికి ప్రతిపాదింపబడిన యే సవరణైనను వోటింగు జరగలేదు.

ఇండో-పాక్ సరిహద్దు వివాదాలు

లోకసభలో నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, మార్చి 18

ఇండియా పాకిస్థాన్ సరిహద్దుల తేల్చడానికి అవసరచర్యలు తీసుకొనబడగలవని, రెండు దేశాలమధ్య వివాదం ఏర్పడకుండుటకై ఈ ప్రయత్నం చేయబడగలదని నేడు లోకసభలో శ్రీ నెహ్రూ తెలిపారు.

ఇండోపాక్ సరిహద్దు వివాదాలన్నీ అధికారస్థాయిలో తీసుకొనబడి ఇంకా అవసరమైన ఉన్న తసాయిలో విచారింపబడగలవనిఅన్నారు.

నెహ్రూదేవ్ చర్చలు

కొత్తఢిల్లీ, మార్చి

ప్రధాని నెహ్రూ మరియు శంకర్ రావ్ దేవ్ లేపు బొంబాయినగర భవిష్యత్తును గూర్చి చర్చించగలరని భావింపబడుతున్నది. దేవ్ బహుశః హోంమంత్రి పంత్‌ను గూడా కలువగలరు.

విద్యుచ్ఛక్తిశాఖలో లాభాలు

మొదటిసారిగా 1955-56 లో వచ్చినవైనం

కర్నూలు, మార్చి 27

ఆంధ్రప్రభుత్వవిద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ గౌతు లచ్చన్న నేడు రాష్ట్ర శాసనసభలో ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి ప్రణాళికల అమలులో ఆంధ్రరాష్ట్రం యితర రాష్ట్రాలకు మార్గదర్శకం వహించినదన్నారు-

విద్యుచ్ఛక్తి ప్రణాళికలపై చాలా యెక్కువ ఖర్చు పెట్టబడుతుందనీ, టెండర్లుపిలువబడినాయనీఅన్నారు.

విద్యుచ్ఛక్తిశాఖ చాలాకాలం నష్టాలను భరించిన తరువాత మొదటిసారిగా 1955-56 లో రు. 70 లక్షల లాభం వచ్చింది.

నూతన రాష్ట్రంలో భూసంస్కరణలు

హైద్రాబాద్ సంస్కరణల్ని విస్తరింపజేయాలని సూచన

కర్నూలు, మార్చి 27

ఆంధ్రప్రభుత్వ ప్లానింగ్, పంచాయతీల మంత్రి శ్రీ కళా వెంకటరావు నిన్న రాష్ట్రశాసనసభలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ భూసంస్కరణల విషయమై జాతీయ కార్యక్రమాన్ని రూపొందించడానికి ప్రభుత్వంనిర్ణయించిందనీ, స్థానిక పరిస్థితులకు తగినట్లు కొలదిమార్పులు చేయబడుతాయనీ అన్నారు. హైద్రాబాద్ రాష్ట్రంలో పురోగామి సంస్కరణలు ప్రారంభింపబడినవనీ ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రంలోవాటిని ఆమోదింపవచ్చునని అన్నారు-

తమిళనాడులో ఉద్యమం

లోహియాతో ఆదిత్యన్ చర్చలు

హైద్రాబాదు, మార్చి 28

సోషలిస్టుపార్టీలో చేరిన మాజీ శా-ఎం.పి నాయకుడు శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ నేటి ఉదయం మద్రాసునుండి విమానంలో యిక్కడికివచ్చారు. సోషలిస్టుపార్టి అధ్యక్షుడు డా॥ రామమనోహర్ లోహియాతో మూడు గంటలసేపు రహస్య సంప్రదింపులు జరిపిన తరువాత తిరిగి మధ్యాహ్నం విమానంలో బయలుదేరి వెళ్ళిపోయారు.

శ్రీ ఆదిత్యన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలోగల తీవ్ర వ్యత్యాసం, ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు నిరసనగా తమిళనాడులో లేవదీయ తలపెట్టిన రాష్ట్రవ్యాపిత సమరం విషయమై తాను చర్చించానని అన్నారు.

అధిక వేతనాల చెల్లింపుకు వ్యతిరేకంగా తమిళనాడులో ప్రజలు చాల వ్యతిరేకంగా ఉన్నారని శ్రీ ఆదిత్యన్ అన్నారు. గవర్నరుకు లక్షలాది రూపాయలు అనవసరంగా వ్యర్థం చేస్తున్నందున ఆ పదవిని రద్దు చేయాలని ఆయనన్నారు ఆమెత్తాన్ని ఉపాధ్యాయులు, నాన్‌గజిటెడ్ ఉద్యోగులు, పోలీసు కానిస్టేబిల్స్ వేతనాలను హెచ్చింపాలని అయినన్నారు.

ఆహార ధాన్యాల ధరలు యిటీవలగా చాల పెరిగిపోతున్నవనిఅయినన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు 50 నుండి 70 శాతి వరకు పెరిగింది.

[illegible] నిధ్యం వహించి పక్షం భారత దేశంలో సోషలిస్టుపార్టియేనని తనమతోపదం వలన ఆపార్టిలో చేరానని శ్రీ ఆదిత్యన్ అన్నారు. నాలుగేండ్ల క్రితం సోషలిస్టుపార్టి కె-ఎం-పిలో విలీనం కావలసివచ్చినదు తాను అభ్యంతరం తెలిపినానని అటి లీనికర్షణవలన వామపక్ష బలం క్షీణిస్తుందనితానభిప్రాయపడినానని అయినన్నారు. ఇప్పుడు డా॥ లోహియా సోషలిస్టు ఆశయంపై ఒక క్రొత్త పార్టిని పెట్టినందున దానిలో తాను చేరడం జరిగిందని ఆదిత్యన్ అన్నారు.

దేశంలోని వామపక్షీయులకు అంతా సోషలిస్టు పార్టివైపు తిరుగుతున్నారని తిమిళ నాయకుడన్నారు కమ్యూనిస్టుపార్టి పూర్తిగా వామపక్షంకోదని వారి రాజకీయాలువేరని అయినన్నారు.

పార్టి క్రమశిక్షణ కార్యక్రమానికి కట్టుబడి వుండేటట్లయితే మాజీ కమ్యూనిస్టులు సోషలిస్టుపార్టిలో చేరడాన్ని తాను ఆహ్వానించగలనని అయినన్నారు. మద్రాసు నగరంలోనే సుమారు 150 మంది కమ్యూనిస్టులు పార్టిని విడిచి పెడుతున్నారని అయినన్నారు. (యు. పి- ఐ)

నూతన కాంగ్రెస్ భవనం

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. కాకర్‌చే పాత్రారంభోత్సవం

పాండిచెరి, మార్చి 28

నూతన కాంగ్రెస్ భవనమునకు నిన్నటిరోజున తమిళనాడ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. కాక్కర్ ప్రారంభోత్సవంచేశారు. శ్రీ ఆర్. వెంకట్రామన్ (ఎం. పి) మాట్లాడుతూ ఈ సంస్థకు బలమును చేకూర్చాలని ప్రజలను హెచ్చరించారు. తరువాత శ్రీ ఎమ్. వెంకట పతిరెడ్డియార్ అతిథులకు స్వాగతమిచ్చారు. (యు. పి. ఐ)

హైద్రాబాద్ నగర కాంగ్రెస్ కమిటి సమావేశం

హైద్రాబాద్, మార్చి 28

రామ్‌కోట్‌లోని తిలక్ మెమోరియల్ హాలులో మార్చి 31 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు హైద్రాబాద్ నగరకాంగ్రెస్‌కమిటి సర్వసభ్య సమావేశం జరుగగలదు. ఈ సమావేశంలో సబ్‌కమిటీలకు కొన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు కొన్ని ప్రత్యేక వర్గాల ప్రతినిధుల నామినేట్ చేయుట జరుగుతుంది.

ఉగాండాలో రగులుతున్న ప్రజా ఉద్యమం

తమ దేశస్థితులగూర్చి ఉగాండా ప్రతినిధివర్గ నాయకుని వివరణ

హైదరాబాదు, మార్చి 28

ఉగాండా సుహృద్భావ ప్రతినిధి వర్గం డా॥ ఇ- ఎమ్- కె. ముబాజీ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉగాండాలో 70 వేలమంది ఆసియన్లు కలరని వీరు ఆ దేశీయప్రజలతో ఒకటిగానుండక బ్రిటిష్‌వారి తరఫ్‌దారీ చేస్తున్నారని వివరించారు-

"ఈ ఆసియన్లలో చాలామంది భారతీయులు కలరు. వీరు ఉన్నత సివిల్ ఉద్యోగముల ఆక్రమించి తమదేశపు వాణ్యి వ్యాపార కంట్రోలు చేస్తున్నారు. మూడుతరాల క్రితం ఇక్కడ రైల్వేలైన్ల నిర్మాణానికి బ్రిటిష్‌వారు దొంగగా తీసుకొని వచ్చిన ఆసియా కార్మికుల సంతతి వారు" అని తెలిపారు ముబాజీ.

వీరు ఇంకా ఈ విధంగా తెలిపారు:-

"మాదేశమందు ప్రజల స్వయం నిర్ణయాధికారము కొరకై ఆందోళన ప్రజ్వరిల్లినది బ్రిటిష్ పరిపాలకులు ప్రజలయొక్క ఈ హక్కును ఇవ్వడాన్ని వీలయినంతవరకు వాయిదా చేయకలుస్తున్నారు- కాని నాకు రెండు సంవత్సరాల లోగా ప్రజలు తమ హక్కును సాధించుకోగలరనే విశ్వాసంకలదు."

"భారతదేశం స్వాతంత్ర్యానంతరం చాలా అభివృద్ధి కాంచినది. కాని మాదేశములో ఇట్టి అవకాశాలులేవు, విదేశీ పరిపాలకుల చేతులలో మేముఉన్నాం- వారికి ప్రజల సంక్షేమంపట్ల ఎక్కువ ఆసక్తి ఉండదు- అందువల్ల యిప్పుడే ఉగాండా అభివృద్ధికి ఇరిగేషన్ ప్రాజెక్టులు విద్యా మరియు సాంఘిక కార్యక్రమాల చేపట్టుటకు వీలులేదు."

"భారతదేశ పర్యటన మాకెంతో సంతృప్తిని కలిగించినది- భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలు మాకెంతో నచ్చినవి-"

ఈనెల పొద్దుపోతేదీన భారతదేశానికి ఈ ప్రతినిధివర్గం వచ్చినది- హైదరాబాద్ నగరంనుండి అజంతా ఎల్లోరా గుహలు చూచుటకు ఔరంగాబాద్‌కు నేడు బయలుదేరినది-

ధరల పెరుగుదల

పట్టి ఆందోళన

నిరసన ప్రదర్శనలు జరుపడానికి సోషలిస్టుల నిర్ణయం

హైదరాబాదు, మార్చి 28

లోహియాగ్రూపు సోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం నిన్న పార్టి కార్యాలయంలో జరిగినప్పుడు వినియోగ వస్తువుల ధరలు పెరిగిపోవడంవల్ల తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

ధరల పెరుగుదల వలన ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ పనియోగ దారులకు చాలక్లిష్ట పరిస్థితి ఏర్పడినదని, వారి కుటుంబ బడ్జెటులు తలక్రిందులవుతున్నవని ఆ తీర్మానంలో పేర్కొనబడింది. వ్యవసాయ/వర్గానికి ఎట్టిసహాయం చేయబడటంలేదని ప్రభుత్వాన్ని తీర్మానం విమర్శించినది. ప్రభుత్వం ఈ క్లిష్ట పరిస్థితిలో కార్యం కలిగించుకొని వ్యవసాయ వస్తువులకు, తయారీ వస్తువులకు మధ్య ధరలో న్యాయాన్ని కలుగజేయడానికి మారుగా వ్యవసాయదారులిన్, వినియోగదారులిన్ కూడ దోపిడీ చేయడానికి నిల్వదారులతో కుట పన్నుతున్నదని ఆ తీర్మానం ఆరోపించినది.

ఈ సమస్యపై ప్రజాభిప్రాయాన్ని క్రోడీకరించడానికి పార్టి నిర్ణయించినది. సోషలిస్టుపార్టి తరఫున జరుపబడనున్న వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొనవలసిందిగా ఈ తీర్మానం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

బొంబాయిలో అధికోష్ణత

బొంబాయి, మార్చి 28

బొంబాయిలో ఎన్నడూ కానరాని అధికోష్ణత నేడు కనబడింది- కోలాబా పరిశోధనాలయంలో 96 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు చేయబడింది- ఇది సామాన్య ఉష్ణోగ్రతకంటే తొమ్మిది డిగ్రీలు ఎక్కువ, కనీస ఉష్ణోగ్రత 78 డిగ్రీలుండి- ఇది కూడ సామాన్య ఉష్ణోగ్రతకునాలుగు డిగ్రీలు హెచ్చు సాంతాక్రూజ్‌లో 107 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డుచేయబడింది- ఇది సామాన్య ఉష్ణోగ్రతకంటే 18 డిగ్రీలు ఎక్కువ.

ప్రపంచంలోని పెద్దరోడ్డు సొరంగం

పారిస్, మార్చి 28

ప్రపంచంలోఅల్లా పెద్దదైన రోడ్డు సొరంగమును నిర్మించడానికి ఫ్రాంచి ప్రభుత్వం ఒకబిల్లును ప్రవేశపెట్టడానికి నిర్ణయించినది. బిరోజాలో కల్లా ఉన్నతమైన పర్వతం (15,781 అడుగుల ఎత్తు) క్రింపనుండి దీన్ని నిర్మించడం జరుగుతుంది-

పొగాకు ఉత్పత్తి

దారుల ప్రాంతీయ సంఘాలు

శ్రీ కె. లక్ష్మీనరస్యయ్య గారి పర్యటనలో ఏర్పాటు

హైద్రాబాద్, మార్చి 28

హైద్రాబాద్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. లక్ష్మీనరస్యయ్యగారు మూడువారాలపాటు వరంగల్, నల్లగొండ, కరీంనగరం, మెదక్ జిల్లాలలో విస్తృత పర్యటనజరిపి అందలి పొగాకుపండు ప్రదేశాలలో ప్రాంతీయసంఘాలను ఏర్పాటుచేసి హైద్రాబాద్‌కు తిరిగివచ్చారు.

కేంద్ర కార్యాలయంలోని పని చూసుకొన్నతరువాత కొనుగోలుఅవసరాలనుతీర్చడానికి త్వరలోబయలుదేరి ప్రాంతీయసంఘాలను సందర్శిస్తారు.

పోలీస్ అధికార్ల

హోలీ వేడుకలు

తాము రంగులు చల్లుకొన్నది కాక రెవెన్యూ బోర్డుపై దాడి చేసిన వైనం

హైద్రాబాద్, మార్చి 28

నగర పోలీస్ అధికారులు నేడు తమ కార్యాలయ వ్యవహారాలపట్టి పెట్టి హోలీవేడుకల జరుపుకొన్నారు. ఒకరిపై రంగులు పులుము కొనడం రంగునీళ్ళు చల్లుకొనడం జరిగింది. పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్ శివకుమార్ లాల్ నగర పోలీస్ కమిషనర్ సి. రంగస్వామి అయ్యంగార్ ముగ్గురు డి-ఐ-జి (సిఐడి) సి. బి. పాటిల్ డైరెక్టర్ అవినీతి నిరోధక శాఖ, ఇంకా జూనియర్ పోలీస్ ఆఫీసర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వీరంతా తాము రంగులు చల్లుకొన్నదే కాక రెవెన్యూ బోర్డుకు వెళ్ళి అక్కడి అధికారులపై రంగులుచల్లారు. అక్కడ కలక్టర్ల సభ జరుగుచుండెను.

సిర్‌పూర్ పేపర్ మిల్సు

టూల్స్‌డౌన్ స్ట్రయికు ప్రతిపాదన వాయిదా

హైదరాబాద్, మార్చి 28

జి. సంజీవరెడ్డి డైరెక్టర్ గాగల ఐ-ఎన్-టి-యు-సి హైద్రాబాద్ శాఖ ఒక పత్రికా ప్రకటనలో కార్మికశాఖ జోక్యం కలిగించుకొనడంవల్ల సిర్‌పూర్ పేపర్ మిల్సులో నేడు ప్రారంభం కావలసిన టూల్స్ స్ట్రయికు ఇంకొక నాలుగు రోజులకు వాయిదా పడినదని తెలిపారు.

ఎం.ఎల్.ఏ. రాజీనామా

బళ్ళారిని మైసూరులో కలిపినందుకు నిరసనగా

బళ్ళారి, మార్చి 27

బళ్ళారి, హోస్పేట్, శిరిగుప్ప తాలూకాలను కర్ణాటకలో విలీనం చేయడానికి భారత ప్రభుత్వం తీసుకొన్న అక్రమనిర్ణయానికి నిరసనగా శ్రీ ముచ్చర్లూరు గంగప్ప ఎం.ఎల్.ఏ- తన సభ్యత్వానికి రాజీనామాను ఇచ్చారు.

శ్రీ గంగప్ప బళ్ళారి నియోజకవర్గంనుండి ఎన్నుకోబడినారు.

రాష్ట్ర మోటార్ స్పిరిట్ పన్ను సవరణ బిల్లు

రాష్ట్ర శాసన సభ ఆమోదం

హైదరాబాద్, మార్చి 28

హైదరాబాదు రాష్ట్ర మోటార్ స్పిరిట్‌పన్ను (సవరణ)బిల్లునురాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించినది. దీనిననుసరించి 1956 ఏప్రిల్ మొదటి తేదీనుండి మోటార్ వాహనములకు ఉపయోగింపబడు నూనెలపై అమ్మకంపన్ను విధింపబడగలదు. ఇంతవరకు దీనిపై ఈపన్ను లేకుండెను. ఇందువల్ల ప్రభుత్వమునకు ఏటారు. 2 లక్షల ఆదాయము ఉండగలదని అందనా వేయబడినది.

ఈ బిల్లు మూడు పరిశీలనలు మూడునిమిషాలలో ముక్తసరిగా ముగిసిపోయినవి. దీనిని రాష్ట్రఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ ప్రతిపాదించారు.

లీనీకరణ ప్రతిపాదన

విరమించ బడలేదని డా॥ రాయ్

కలక్టర్, మార్చి 27

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నేడు రాష్ట్ర శాసనసభలో తలెత్తిన ప్రశ్నలవర్షానికి సమాధానమిస్తూ బెంగాల్-బిహార్ లీనీకరణ సంకల్పాన్ని విరమించిన ప్రశ్నేలేదని చెప్పారు.

ఉభయరాష్ట్రాల సమస్యలకు పరిష్కారాన్ని సాధించడానికి లీనీకరణయే శరణ్యమని డా॥ రాయ్ అన్నారు.

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టులు

పార్టిలో చేరడానికి ఆహ్వానం

హైద్రాబాదు, మార్చి 28

సోషలిస్టుపార్టి అధ్యక్షుడు డా॥ రామమనోహర్ లోహియా నేడు మద్రాసునుండి విమానంలో యిక్కడికివచ్చారు. సోషలిస్టుపార్టి అధ్యక్షుడు డా॥ రామమనోహర్ లోహియాతో మూడు గంటలసేపు రహస్య సంప్రదింపులు జరిపిన తరువాత తిరిగి మధ్యాహ్నం విమానంలో బయలుదేరి వెళ్ళిపోయారు.

శ్రీ ఆదిత్యన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలోగల తీవ్ర వ్యత్యాసం, ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు నిరసనగా తమిళనాడులో లేవదీయ తలపెట్టిన రాష్ట్రవ్యాపిత సమరం విషయమై తాను చర్చించానని అన్నారు.

అధిక వేతనాల చెల్లింపుకు వ్యతిరేకంగా తమిళనాడులో ప్రజలు చాల వ్యతిరేకంగా ఉన్నారని శ్రీ ఆదిత్యన్ అన్నారు. గవర్నరుకు లక్షలాది రూపాయలు అనవసరంగా వ్యర్థం చేస్తున్నందున ఆ పదవిని రద్దు చేయాలని ఆయనన్నారు ఆమెత్తాన్ని ఉపాధ్యాయులు, నాన్‌గజిటెడ్ ఉద్యోగులు, పోలీసు కానిస్టేబిల్స్ వేతనాలను హెచ్చింపాలని అయినన్నారు.

ఆహార ధాన్యాల ధరలు యిటీవలగా చాల పెరిగిపోతున్నవనిఅయినన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు 50 నుండి 70 శాతి వరకు పెరిగింది.

[illegible] నిధ్యం వహించి పక్షం భారత దేశంలో సోషలిస్టుపార్టియేనని తనమతోపదం వలన ఆపార్టిలో చేరానని శ్రీ ఆదిత్యన్ అన్నారు. నాలుగేండ్ల క్రితం సోషలిస్టుపార్టి కె-ఎం-పిలో విలీనం కావలసివచ్చినదు తాను అభ్యంతరం తెలిపినానని అటి లీనికర్షణవలన వామపక్ష బలం క్షీణిస్తుందనితానభిప్రాయపడినానని అయినన్నారు. ఇప్పుడు డా॥ లోహియా సోషలిస్టు ఆశయంపై ఒక క్రొత్త పార్టిని పెట్టినందున దానిలో తాను చేరడం జరిగిందని ఆదిత్యన్ అన్నారు.

దేశంలోని వామపక్షీయులకు అంతా సోషలిస్టు పార్టివైపు తిరుగుతున్నారని తిమిళ నాయకుడన్నారు కమ్యూనిస్టుపార్టి పూర్తిగా వామపక్షంకోదని వారి రాజకీయాలువేరని అయినన్నారు.

పార్టి క్రమశిక్షణ కార్యక్రమానికి కట్టుబడి వుండేటట్లయితే మాజీ కమ్యూనిస్టులు సోషలిస్టుపార్టిలో చేరడాన్ని తాను ఆహ్వానించగలనని అయినన్నారు. మద్రాసు నగరంలోనే సుమారు 150 మంది కమ్యూనిస్టులు పార్టిని విడిచి పెడుతున్నారని అయినన్నారు. (యు. పి- ఐ)

పశ్చిమ బెంగాల్ నిధులు

ఆమోదించిన పన్నుల బిల్లు

కలకత్తా, మార్చి 28

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించిన పన్నుల బిల్లు ప్రకారం రాష్ట్ర నిధులకు 1956-57 లో రు. 2 కోట్ల 50 లక్షల ఆదాయం సమకూరగలదని అంచనా వేయబడినది.

ఆదిత్యన్ పర్యటన

లోహియాతో సంప్రదింపులు

మద్రాసు, మార్చి 28

సోషలిస్టుపార్టి అధ్యక్షుడు డా॥ రామమనోహర్ లోహియాతో సంప్రదింపులు జరిపేందుకు శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ నేడు మద్రాసునుండి విమానంలో హైద్రాబాద్ వెళ్ళారు.

ఇండోనేషియా

ఎన్నికల తేదీ

జకార్తా, మార్చి 28

ఇండోనేషియా పార్లమెంటు ఎన్నికలు 1957 సెప్టెంబరు 29 న జరుగగలవని ప్రధాని అలీ సాస్ట్రోమిడ్జోజో ప్రకటించారు.

ఎడారిలో

ఆయిల్ బావులు

కరాచీ, మార్చి 28

పశ్చిమ పాకిస్థాన్ ఎడారిలో ఆయిల్ బావులు కనుగొనబడినవి.

నాయకుల హోలి ఉత్సవం

పామంజిల్లో వసంతోలాట

హైదరాబాదు, మార్చి 27

నిన్న ఉదయం ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారి నివాసం పామంజిల్‌లో నాయకుల హోలీ ఉత్సవం జరిగింది.

అందరి కళ్ళూ ముఖ్యమంత్రిమీద పడ్డాయి. పామంజిల్‌కు నిన్న ఉదయం చేరిన వారంతా ముఖ్యమంత్రి మీద రంగునీళ్ళు చల్లడమే కాక ఒంటి నిండా రంగులు పులిమారు. హైదరాబాద్ పి. సి. సి. అధ్యక్షులు జె-వి-నరసింగరావు, పి. డబ్ల్యు. డి. మంత్రి జి.ఎస్. మెల్కోటే విద్యామంత్రి గోపాలరావు ఎక్బోటే మున్నగు వారిమీద కూడా రంగులు చల్లబడ్డాయి- ప్రతిపక్ష నాయకుడు వి-డి- దేశపాండే, కమ్యూనిస్టు నాయకుడు సుందరం మొదలైన్నవారు రంగులు చల్లడంలో ఎక్కువ ఉత్సాహం చూపారు.

ఏదో ఒక ముఖ్య ప్రకటనఉంది రమ్మని ఆహ్వానలిస్టులను కూడా పామంజిల్‌కు రావించారు- కాని వారిని ఎందుకు పిలిపించారో, పూర్తిగా తాము రంగునీళ్ళలో తడిసినతర్వాత గాని వారికి తెలియరాలేదు-

నిన్నటి హోలీ రంగుల ఉత్సవంలో వై- విరూపాక్షప్ప, వి- బి- రాజు, జనార్దనరావు దేశాయి, ముత్యాలరావు గార్లు కూడా పాల్గొన్నారు- (యు- పి- ఐ-)

లక్షపైబడి విలువగల కాయకష్టం

పాటియాలా, మార్చి 28

ఇటీవలగా పాటియాలా జిల్లాకు చెందిన 15 వేలమంది గ్రామస్థులు లక్ష రూపాయల విలువగల కాయకష్టాన్ని ఒనరించి ఉత్తమ రికార్డు నెలకొల్పారు.

వీరు పెద్దు మైళ్ళ కచ్చా రోడ్డును రెండు రోజులలో నిర్మించారు. ఈ రోడ్ నభా - జిన్సాల మధ్య ఉన్నది. ఇది ఇప్పటి కాకపోయినా యీ రోడ్డు నిర్మించడానికి ముందు జరుపవలసినవచ్చిన నేలమట్టపు పని 75 లక్షల ఘనపుటడుగుల నేలకు చెందిఉన్నది.

ఈ రోడ్ నిర్మాణంలో 45 గ్రామాలవారు పాల్గొన్నారు.

(యు. పి. ఐ)

చాత్తాద వైష్ణవ సంఘం

నికింద్రాబాద్, మార్చి 28

చాత్తాద వైష్ణవ సంఘముయొక్క యాజమాన్యమున హాస్టలు కమిటీ ఈ క్రింది సభ్యులతో నియమింపబడినది:

అధ్యక్షుడు శ్రీయుతులు నెల్లూరి రామమూర్తి కార్యదర్శులు ఎ-శ్రీనివాసులు ఎస్.నరసింహస్వామి కోశాధ్యక్షుడు జి- లక్ష్మీనరసింహం కార్యవర్గ సభ్యులు ఎస్- యతిరాజాను జయ్యంగి- ఆంజనేయులు ఎస్-హనుమంతరావు టి- వెంకటనరసింహం ఎం- అనంతస్వామి ఎస్. శేషాద్రి ఎన్- నరసయ్య ఎన్-వి అనంతస్వామి టి- ప్రకాశరావు ఎం-ఎన్ స్వామి ఎస్. పెరియాళ్వారు డి- శ్రీనివాసరావు టి- వెంకటాద్రి టి- క్రిష్ణమూర్తి గారలు.



ముహూర్త నం॥ ఫాల్గుణ బ॥ తదియ
సా. 5-55 స్వాతి. ము 2-53
రా. వ. 8 47 మొ; 10-28 వరకు.

పవిత్రకర్త

ఎంత సామాన్యమైన కర్మయైనను పరమేశ్వరునిదే యన్న భావనతో చేసినచో అది పవిత్రకర్మ యగును. ఇది అనుభవ సిద్ధము. ఇంటికి వచ్చిన అతిథి భగవత్ స్వరూపుడని మనసా భావన చేసి చూడుము.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 మార్చి 29
గురువారము

మింటినంటే ధరలు

మన రాష్ట్ర శాసన సభలో ఆ మధ్య హోం మంత్రి బిందూగారు ప్రజల జీవితవ్యయాన్ని అధికతరముచేస్తూ పెరిగిపోతున్న ధరలను అదుపులోనికి తేవడానికి తగినంత పరిస్థితి రాలేదని బాధ్యతా రహితంగా ప్రకటన కావించినప్పుడు ప్రజల్లో నిప్పుడుతున్న ఆందోళనను వ్యక్తంచేస్తూ మే మొక సంపాదకీయమును వ్రాసినాము. అప్పటికిని ఇప్పటికి ధరలలో తేడాగాని, ప్రజలఆందోళనలో తేడాగాని కనిపించలేదు. ఆ విధముగనే ధరలను అదుపులో ఉంచుటకు ప్రభుత్వము తీసుకోవలసిన చర్యలపట్లగల పద్ధతిలో కూడా తేడా రాలేదనియే భావింపవలసి యున్నది.

ప్రభుత్వపు రికార్డులలోని లెక్కలకును, నిత్యజీవితములోని లెక్కలకును చాల వ్యత్యాసము కనిపించగలదు. ప్రభుత్వ మార్కెటింగ్ శాఖవారు సేకరించు ధరల పట్టికను గమనించినచో అవగతమగు ధరల పరిస్థితికిని, నిజముగా గంజులలో అమ్మకమువద్ద గల ధరల పరిస్థితికిని మధ్యనున్న తేడా కనీసము 75 శాతమని అంచనా వేయవచ్చును. ఉల్లిపాయలవంటి కొన్ని సాధారణ వస్తువులుతప్ప మిగిలిన దైనందినోపయోగి ధాన్య సామగ్రి అంతాకూడా నేడు అధిక ధరల హోమమున మాడిపోవుచున్నది. ఇందువల్ల సాధారణ ప్రజానీకము జీవిత వ్యయము హెచ్చి ఆందోళన చెందుటయు సహజమే. కాబట్టి ప్రభుత్వము ధరల పరిస్థితిని గమనింపవలయునన్నచో ప్రభుత్వ రికార్డులను ఆధారముచేసికొనక దైనందిన జీవితానుభవములను ఆధారము చేసికొనుట ప్రయోజనకారి యగునని మా నమ్మకము.

ఒక హారమురోజుల వ్యవధిలోనే ఆహారధాన్యాల ధరలను గురించి మేము సంపాదకీయమున మరల ప్రస్తావించవలసి వచ్చినదన్న పరిస్థితి తీవ్రతను, ప్రజాభిప్రాయమును ప్రభుత్వమునకు తెలియజెప్పు నుద్దేశముతో ప్రజల పట్ల ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించుటలో పొడసూపుచున్న అశ్రద్ధనుకూడ గమనించుటయని చెప్పవచ్చును. అధిక ధరలకు బాధ్యత మధ్యదళారీలది ఆహార ధాన్యముల ధరలు అధికమయినవికదాయని వ్యవసాయదారులకు ఫలసాయము వలన అధికాదాయము లభించుట లేదు. ఇదియును ముఖ్యముగా గమనింపదగి యున్నది. ఇటు ప్రజలను, ఆటువ్యవసాయదారులను దోచుకొని మధ్యవ్యాపారస్తులు బాగుపడుచున్నారు. ఇది దేశార్థికస్థితికి ఆరోగ్యకరమైన సూచన కాదు. ఈ ధరల పెరుగుదల కల్ల వాపువంటిది. వాపు కనబడుచేగాని దానికి మూలము తెలియరాదు. కాని కల్ల వాపు ప్రమాదకరము కాదేమోగాని యీ ధరల వాపు మాత్రము ప్రజాజీవితమును అస్తవ్యస్తము చేసివేయగలదు. ఇప్పుడు ధాన్యము కరవగుటవలన ధరలు పెరిగిపోవుట లేదు. ధాన్యము కావలసినంత యున్నది. రాజకీయపుమార్పుల భవిష్యత్తు దృష్ట్యా, వ్యాపారస్తులు యిప్పటి ధాన్య పు అధిక ధరలకు కారకులగుచున్నారు. ప్రభుత్వాధికారులు సరైన పరిస్థితిని గమనించి వ్యాపారస్తుల వద్ద దాచి ఉంచబడుతున్న నిల్వలను మార్కెటులోనికి తెప్పించుటకు స్వప్రయత్నములను చేయవలయును. లేదా ప్రభుత్వము వద్దనున్న నిల్వలను విడుదలచేసి వ్యాపారస్తుల ఆటను కట్టించవలయును.

ఈ ధరల హెచ్చుదల పరిస్థితులనుగురించి తగు చర్యలను తీసుకొనుటకు ముందు రాష్ట్ర శాసనసభలో ధాన్యపు ధరల పరిస్థితిని గురించి ఒక సమగ్ర ప్రకటన వెలువడుటయు, ప్రజలకు తగు హామీ లభించుటయు ఆవశ్యకములు.

1955లో కాశ్మీర్‌లో సంఘటనలు

29 సార్లు పాకిస్థాన్ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించిందట

న్యూఢిల్లీ, మార్చి 28

కాశ్మీర్ లో యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించిన సంఘటనలు 1955 లో 29 వరకూ భారతదేశం ఐక్యరాజ్య సమితి పరిశీలకుల దృష్టికి తెచ్చినట్లు నేను లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో విదేశాంగ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ చాందా తెలియబరిచారు.

ఐక్యరాజ్య సమితిపరిశీలకులు 10 సంఘటనల్లో పాకిస్థాన్ దళాలు నేరుగా యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించినట్లు తెల్పారని కూడా ఆయన అన్నారు.

పాకిస్థాన్ కావించిన యీఉల్లంఘనలవల్ల 13 గురు భారతీయులు కనపోయారనీ, లక్షరూపాయలఆస్తి ధ్వంసమైందనీ యీ సంఘటనలు అన్నింటిలో నికోవాల్ సంఘటనలోనే 12 మంది చనిపోవడం 95 వేల విలువగల ఆస్తి నాశంకావడమూ జరిగిందనీ శ్రీ చాందా మరో ప్రశ్నకు జవాబుగా వివరించారు-

ఈ యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘనలను నిరోధించడానికి సరిహద్దులలో తీవ్రమైన పోలీసు మిలటరీ గస్తీ ఏర్పాటు చేయబడినట్లు చాందా అన్నారు.

మహబూబ్ నగర్ డి.ఎస్. పి. శ్రీ వి. ఎస్ రామమూర్తి అవినీతి వ్యతిరేకశాఖ జాయింట్ డైరక్టరుగాను ఆ శాఖ జాయింట్ డైరక్టరు శ్రీ ఆర్. వెంకటేశం మహబూబ్ నగర్ డి. ఎస్. పి. గాను బదిలీ చేయబడ్డారు.

సిక్కుమతపీఠాల నిర్వహణ

త్వరలో బ్రిష్ భాన్-తారాసింగ్ చర్చలు

పాటియాలా, మార్చి 28

పెప్సులోని సిక్కు మతపీఠాలను నిర్వహించే విషయమై సమాలోచించడానికి పెప్సు ముఖ్యమంత్రి శ్రీ బ్రిష్ భాన్, మాస్టర్ తారాసింగ్‌నుఆహ్వానించాడు.

త్వరలోనే యిరువురిమధ్యచర్చలు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం పెప్సులోని గురుద్వారాల నిర్వహణాధికారం ప్రభుత్వం నామినేట్ చేసిన గురుద్వారా బోర్డుపై కలదు. ఈబోర్డులో పెప్సువిధాన సభలోని మూడు పార్టీలకు చెందిన-కాంగ్రెస్, అకాలీ,కమ్యూనిస్టు పార్టీలు-సిక్కులు ఉంటారు.

ప్రధాని జపాన్ పర్యటన

త్వరలో సాధ్యంకావచ్చు

న్యూఢిల్లీ, మార్చి 28

జపాన్ ప్రధానమంత్రి భారత ప్రధానమంత్రిని తమ దేశానికిఆహ్వానించాలన్న కోర్కెను తెలియబరిచినట్లు లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ తెలియబరిచారు.

ప్రధానిని కూడా ప్రకటన చేస్తూ తాను జపాన్‌లో పర్యటించాలని ఉందనీ, ఎన్నాళ్ళనుండో అనుకుంటున్నాననీ కూడా తెలిపారు.

కాని ప్రధానికి ఉన్న అనేక కార్యక్రమాలవల్ల ఎన్నడు ఆయన జపాన్ వెళ్ళగలిగేదీ చెప్పజాలమని సాదతలీఖాన్ వివరించారు.

(యు- పి- ఐ-)

రాష్ట్రంలోని భూసంస్కరణలు

సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణానికి తోడ్పడునని వివరణ

జాల్నా, మార్చి 28

ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ భగవంతరావు గాధే జాల్నా తాలూకా వ్యవసాయ కౌలుదారి మహానభను ప్రారంభిస్తూ దేశంలో ప్రవేశపెట్టబడిన విప్లవ కర్యల్ని వివరించారు- భూసమన్వయ విషయాన్ని ప్రస్తావించి సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణములో యిది సంస్కరణ చర్య అని అన్నారు- విద్యారంగంలోని సంస్కరణలను కూడా ఆయన ప్రసంగించారు- ప్రతిపక్షాలవారు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ప్రజలకు తన సేవచేస్తూనే వున్నది-

పెరిగిపోతున్న ధరలు

ప్రదర్శనల ఏర్పాటుకు సోషలిస్టుపార్టీ తయ్యారీ

హైదరాబాద్, మార్చి 28

ఆహార ధాన్యాలు, కొనుగోలు వస్తువులధరలు పెరిగిపోయినందుకు ఆక్షేపణ తెలుపుతూ భారత సోషలిస్టుపార్టీ హైదరాబాద్ శాఖవారు ప్రదర్శనలు ఏర్పాటుచేయుటకు నిర్ణయించారట.

నిన్న సాయంత్రం సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం జరిగినప్పుడు ప్రభుత్వం పెరిగిపోతున్న ధరలను అరికట్టలేనందుకు తీవ్రంగా విమర్శించడం జరిగింది. పోనీ ధరలు పెరిగినందున కుటుంబాల ఖర్చులు అధికమైనప్పటికీ ఆ అధిక ధరలవల్ల లభించే అధికాదాయం వ్యవసాయదారునికికూడా చేరడం లేదని అభిప్రాయం యీ సమావేశంలో వెల్లడించబడింది. ప్రభుత్వం తగురీతిని ఎల్లరకూ న్యాయం కల్పించడం పోయి స్టాకిస్టుల పక్షాన చేరి యితరులను దోచుకోడంలో సాయపడుతున్నదని కూడా ఆరోపించబడింది

సమావేశానికి డా॥ రామమనోహర లోహియాకూడా హాజరయ్యారు.

(యు.పి.ఐ.)

వరంగల్లులో చోరీలు

(మా విలేఖరి)

వరంగల్లు, మార్చి 28

హైదరాబాద్ తర్వాత వరంగల్లే రెండవ పట్టణమని వినికిడి ఒకనాడు కాకతీయ ప్రభువులకు రాజధానిగా యుండి చారిత్రాత్మకంగా పేరొందిన వరంగల్లునగరం పోలీసు అధికారుల అజాగ్రత్తవల్ల నేడు, దొంగలకు, దోపిడీదారులకు, జాతకులకు పుట్టనిల్లయినదని ఈ క్రింది విషయాలద్వారా సువిదితం కాగలదు.

గత మూడుమాసాలుగా నగరంలో దొంగతనాలు విరివిగా జరుగుచున్నవి, ఈ దొంగతనాలకు వేళాపాళాకూడాలేదు, ఇవి ఈలాగే నిర్నిరాతంకంగా, కొనసాగిపోతూంటే నగరంలోని ప్రజలమనుగడలకే ముప్పు వాటిల్లే సూచనలున్నవి.

నగరంలోని పోలీస్ స్టేషనుకు 60 అడుగుల దూరంలోగల సాయంపేట, వెంకటయ్యగారి బట్టల కొట్టులో మార్చి 19 వ తేదీ రాత్రి దొంగతనం జరిగి సుమారు 2 వేల లోపు వివిధ వస్త్రాలువైరాలు అపహరింపబడ్డాయి.

హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో జరిగిన లక్షరూపాయిల చోరీతో ఈ వ్యాపారం మొదలైంది.

ఈ మధ్య సుమారు 12 రోజుల క్రితం, గుండా రాజమల్లిగారింటిలో, మున్సిపల్ ఇన్స్పెక్టర్, నంపల్కుమార్ ఇంటిలో విచిత్రమైన దొంగతనాలు జర్గాయి, చొక్కాలను విప్పి చిట్టి కొక్కాలకు తగిలించగానె దొంగ, చొక్కాను దొంగిలించాడు, ఇది మిట్ట మధ్యాహ్నం జరిగింది. ఈ చొక్కాలలో బంగారు గుండీలు, రిస్టువాచ్, పెన్నులు, నగదు కొంతపైకం యున్నవి, విజయ ప్రింటింగ్ ప్రెస్ స్టేట్ బ్యాంక్ కెదురుగాగల ప్రెస్సులో చోరీ, ఇంకొక ప్రెస్సులోచోరీ, చంద్రయ్యయాదగిరి నూజీ బిడీకంపెనివారల సైకిళ్ళు దొంగిలించబడినవి. ది. 16-3-56 న, తులకొమరయ్య (హన్మకొండ) గారి ఇంటిలో బంగారు నగలు వగైరాలు కలిపి సుమారు [illegible] రూపాయల ఒక సిల్కు ఖద్దరుకొట్టులో చోరీ, ఇవేకాకుండా యం.జి.యం. హాస్పిటల్ వద్ద ఆకుమ్య ఒక స్త్రీ హత్య. ఇవి చాలవన్నట్లు మరోన్నాదులు కొంతమంది జిమాయె ఇస్లాం పేరిట, లోలోన అవర పాకిస్థాన్ గా రూపొందించటానికి కుట్రలుకూడా పన్నుతున్నట్లు తెలుస్తున్నది.

హన్మకొండలో మిట్ట మధ్యాహ్నం ఒక ఇంటి పైకప్పును తీసి ఆ ఇంటిలోకి ప్రవేశించి వస్తువులను దొంగిలించారు. ఈదొంగలు బర్సీలు కారప్పొడులను ఉపయోగించి నటుల తెలుస్తున్నది.

ప్రభుత్వం సరియైన చర్య తీసుకొని, నగరంలో అరాచక శక్తులు విజృంభించక మునుపే, శాంతి భద్రతలను కాపాడి, ఇందుకు అజాగ్రత్తగా ప్రవర్తించిన వారిపట్ల సరియైన చర్య తీసుకోవాలి.

ఇంతవరకు బ్యాంకులో మాయమైన లక్షరూపాయల ఆచూకి తెలియరాలేదు, ఇటు ప్రభుత్వము, అటు ప్రజ దొంగతనాలకు గురికాకుండ శోచనీయం, స్థానిక, సి. ఐ. డీలవల్లనూ, స్థానిక పోలీసు అధికారులవల్లనూ ఇంతవరకు కొన్ని కేసులు పట్టబడినా అవి దొంగతనాలను నిరోధించలేక పోయినవి.

పత్రికా స్వాతంత్ర్యం

1957 యు.ఎన్. సమావేశంలో చర్చ

ఐక్యరాజ్యసమితి, మార్చి 28

ఐక్యరాజ్యసమితిమానవహక్కుల సంఘం నిన్న 1957 సమితిసమావేశములో అజెండాపై పత్రికాస్వాతంత్ర్యాన్ని గురించిన తీర్మానం ప్రవేశపెట్టాలన్న భారతదేశపుసూచన ఏకగ్రీవంగా ఆమోదించినది. ఓట్లు వ్యతిరేకంగా పడలేదుగాని బ్రిటను, మూడు కమ్యూనిస్టు దేశాలూ తటస్థంగా ఉన్నాయి.

డా॥ అబ్దుల్ హసన్ సిద్దికి మార్చి 31 వ తేదీ రాత్రి 8 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు వద్ద గుండెజబ్బుగురించి ప్రసంగిస్తారు.

ఖన్నాకు జరిగిన అవమానానికి కరాచీ పత్రికలే కారణం

— లోకసభలో శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 28

కరాచీలో పాకిస్థాన్ రిపబ్లిక్ ఉత్సవాల్లో పాల్గొడానికై భారత ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్లిన శ్రీ మెహర్‌చంద్ ఖన్నాకు జరిగిన తీవ్ర అవమానాన్ని గురించి నేడు లోకసభలో శ్రీయుత సుచేతా కృపలానీ, ఎన్. సి. ఛటర్జీలు తెచ్చినవాయిదా తీర్మానాలను, నెహ్రూ జవాబిచ్చిన తర్వాత స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ త్రోసివేశారు. కరాచీలో ఖన్నా హాజరైన సభలో ఏమి జరిగినదీ ఖన్నా తనకు చెప్పిన వివరాలను నేడునెహ్రూ లోకసభలో వెల్లడించారు.

ఈ సమయంలో ఖన్నా కూడా హాజరుగానే ఉన్నారు.

ప్రధాని నెహ్రూ కరాచీలో ఖన్నా ప్రసంగిస్తుండగా సభలో జరిగిన అల్లరిని గురించి వివరిస్తూ దీనికి ముఖ్యకారణం అక్కడి పత్రికలు గాని అక్కడి ప్రజలు కారన్నారు. కరాచీ ప్రజలకూ, పాకిస్థాన్ ప్రజలకూ, ఇండియాలో ప్రజలకూ, మధ్య ఏమీ తేడా లేదనీ వారిని ఉద్రేక పరిచినప్పుడే ప్రవర్తనలు మారుతుంటాయనీ నెహ్రూ తెలిపారు.

కరాచీలో మన ప్రతినిధికివైనా అవమానం జరిగిందంటే దానికి కరాచీపత్రికలే కారణమని నెహ్రూ పేర్కొన్నారు. తన అనుభవంలో ఎన్నడూ కూడా పాకిస్థాన్ పత్రికల వంటి పత్రికలను చూడలేదని నెహ్రూ తెలుపుతూ ఎవరుగాని ఎక్కడగాని పాకిస్థాన్ పత్రికలను ఆదర్శంగా పెట్టుకోరాదని కచ్చితపరిచారు. ఆ పత్రికలలో విషమంతా కేంద్రీకరింపబడి క్రక్కబడుతుందనీ వారి నందాకీయాలలో, వార్తా చిత్రణలో, శీర్షికలలో ఆగ్రహం, విష్ణుభావమే వ్యక్తమౌతుందనీ నేడు లోకసభలో [illegible] పత్రికలు, అటు [illegible] ప్రచారం ఉన్నప్పుడు కరాచీ ప్రజలు ఖన్నా ప్రసంగంద్వారా అల్లరిచేశారంటే పెద్ద విచిత్రమేమీ లేదని తర్వాత ఖన్నా ఉపన్యాసంలోని అంశాలను గమనించి అల్లరిని మానివేశారనీ కూడా నెహ్రూ తెలుపుతూ కరాచీ అవమానానికి అక్కడి పత్రికలే కారణమని ఫలితాంశం తెలిపారు.

నెహ్రూ యీ అంశాలను వివరిస్తూ అసలిప్పుడు యీ వాయిదా తీర్మానాల ఆవశ్యకత ఏమిటో తెలియడం లేదన్నారు.

అప్పుడు ఎన్.సి. ఛటర్జీ అనలు యిది తీవ్రమైన అవమానమనీ ఒక ప్రభుత్వ ప్రతినిధిగా ఆహ్వానంపై వెళ్ళిన తర్వాత సభలో కరాచీ పౌరులు ఇండియా నశించాలి, ఖన్నా వెళ్ళిపో అని నినాదాలు చేయడం నిజంగా ఆక్షేపణీయమనీ ఇటువంటి యీ సంఘటనవల్ల నే అక్కడ కొన్నాళ్ళుండవలసిన శ్రీ ఖన్నాతన కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగివచ్చి ఉండాలని అన్నారు.

ఆచార్య కృపలానీ మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రజలు తప్పుచేసి ఉన్నట్లయితే ప్రజల తరఫున పాకిస్థాన్ ప్రభుత్వం క్షమాపణ చెప్పుకోవలసి ఉంటుందన్నారు. శ్రీమతి కృపలానీ మాట్లాడుతూ భారతప్రభుత్వ ప్రతినిధిగా వెళ్ళినవ్యక్తి అవమానింపబడినప్పుడు పాకిస్థాన్ ప్రభుత్వం క్షమాపణ చెప్పకపోవడం విచిత్రమనీ తప్పక క్షమాపణ చెప్పవలసి ఉందనీ కోరింది. ఖన్నాయే అసలు విషయాలు చెప్పాలని బి. రామకృష్ణారెడ్డి (సం) కోరారు-

నెహ్రూ పత్రికలలో వచ్చిందంతా నిజమని తీసుకోరాదని అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఖన్నా మాట్లాడిన సభలో విదేశాలవారు పలువురు ఒక్కొక్కరు 5 నిముషాలు మాట్లాడారు. చాలా మంది విదేశీ భాషలలోనే మాట్లాడారు- ఖన్నా మాట్లాడబోగా ప్రజలు పద్దు అని చేతులూపుతూ దాదాపు ఒకనిముషంవాటు గోల చేశారు. కాని పాకిస్థాన్ ప్రధాని ఖన్నా ఉర్దూలోనే మాట్లాడుతారని చెప్పిన తరవాత గోల చాలవరకు తగ్గింది. అయిదు నిముషాలు ఖన్నా మాట్లాడిన తర్వాత ఆయన ప్రసంగాన్ని ప్రజలు మెచ్చుకొని చివరివరకు హర్షధ్వానాలుకూడా చేశారు-

ఈలోగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ప్రధాన మంత్రికూడా ప్రజల ప్రవర్తనపట్ల ఖన్నాకు తమ విచారాన్ని వెల్లడించారట. అందువల్ల ఇంతకన్నా తీసుకోదగిన చర్య తనకేమీ కానరావడం లేదని నెహ్రూ తెలిపారు.

స్పీకర్ వాయిదా తీర్మానాల్ని త్రోసివేశారు-

(యు-పి-ఐ-)

తారాసింగ్‌కు నెహ్రూ లేఖ

అమృతసర్, మార్చి 28

భారత ప్రధాని పండిత నెహ్రూ నుండి అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్‌కు ఒక లేఖ చేరింది. ఆలేఖలో ఏమున్నదో ఇంకా తెలియరాలేదు-

ఈలేఖను అకాలీనాయకుడు ఏప్రిల్ 1 న జరిగే అకాలీదళ కార్యవర్గ సమావేశంలో ప్రవేశపెట్టదలుస్తున్నారు- (యు పి-ఐ.)

బెంగాల్-బిహార్ లీనీకరణ

కలకత్తా సమర్థిస్తూ మొదటి సభ

కలకత్తా, మార్చి 29

జైళ్ల అధ్యక్షుడు, మంత్రి డా॥ జీవన్ రతన్‌ఖార్ అధ్యక్షతనపశ్చిమ బెంగాల్-బీహార్ లీనీకరణాన్ని బలపరుస్తూ మొదటిసారిగా కలకత్తాలో ఆదివారంనాడు ఒక బహిరంగసభ జరిగినది- 64 వ వార్డు కాంగ్రెసు కమిటీవారిచే నడుపబడిన ఈసభకు కొలదిమంది ప్రజలు వచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు డా॥ ప్రఫుల్ల చంద్రఘోష్ ఉపన్యసిస్తూ, పశ్చిమ బెంగాల్ సమస్యా పరిష్కారాలను ఎదుర్కొనడంలో చూపించిన ధైర్యమునకు, పశ్చిమ బెంగాల్-బీహార్ లీనీకరణ విషయంలో పాటు పడుతున్నందుకు ముఖ్యమంత్రి డా॥ బి- సి- రాయ్‌కి అభినందనలు తెలిపాలని చెప్పారు-

(యు-పి-ఐ)

కంజరి గూడ ఆయుర్వేద ధర్మశాల వైద్యశాల

1954-1955 సంవత్సర నివేదిక

నికింద్రాబాద్, మార్చి 28

కంజరిగూడెం నికింద్రాబాద్‌లో స్థాపితమైన శ్రీ ఆయుర్వేద ధర్మశాల వైద్యాలయముయొక్క దర్శకర్త శ్రీ అమ్మనబోలు రామయ్యగారు 1954-1955 సాంవత్సరిక నివేదికను అర్పించుచున్నారు.

నికింద్రాబాదు వర్తక ప్రముఖులును, ఔదార్య వంతులగు శ్రీ గోపిసెట్టి రత్నయ్య శ్రేష్ఠిగారు సేట్ ముకుందాస్ బన్సీలాల్ మూవానీగార్లచే నిర్మింపబడిన భవనమునందు ఈ వైద్యాలయము జయప్రదముగా ప్రజాసేవచేయుచున్నది-

ఈ సంవత్సరము చికిత్సింపబడినరోగుల సంఖ్య 60,294-వీరిలో 17,295 నూతన రోగులసంఖ్య.

ఆర్థికముగ ఈ సంస్థకు యీ సంవత్సరము మొత్తము ఆదాయము రూ. 3520-10-4 ఇందు చందాల మూలముగా రూ. 1317-4-0; విరాళముల మూలముగ రూ. 192-11-0; సర్కారు గ్రాంటు రూ 1311-3-1; నికింద్రాబాదు పురపాలక సంఘము వారు రూ. 291-10-8; మూలధనముపైన వడ్డీ రూ. 397-14-9; చిల్లరవసూళ్ళు రూ-9-14-0, మొత్తం ఖర్చు రూ- 3,14-11-2; ఇందు ఔషధములకు 962-2-0; జీతములకు రూ 2328-0-0 తదితర ఖర్చులు రూ. 124-9-1; దీనిమొత్తము అస్తి, రూ. 42,272-7-10.

ఈ సంవత్సరము నికింద్రాబాదు పురపాలక సంఘమువారు ఈ సంస్థకు బి. డి. 250 గ్రాంటుగా సమర్పించిరి. దానిని ప్రతి సంవత్సరము సమర్పించ గలందుకు [illegible] నెలకొక వంతున ప్రభుత్వమువారు నెలకు 100 రూపాయలు చొప్పున గ్రాంటు యిచ్చుచున్నారు. ఆరోగ్య శాఖామంత్రిగారు, మునిసిపల్ కార్పొరేషన్ వారు దీనిని ప్రత్యక్షముగ పరిశీలించి ప్రస్తుతమందు సమర్పించుచున్న గ్రాంటును వృద్ధిచేయగలందులకు కార్యకర్తలు ప్రార్థించుచున్నారు.

షెడ్యూల్డు కులవారు హిందువులు కారా?

పశ్చిమ పాకిస్థాన్ ప్రభుత్వ విచిత్రాభిప్రాయం: లోక్‌సభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

షెడ్యూల్డు కులవారు హిందువులుకారని అందువల్ల వారికి ఇండియాకు వలసపోయే హక్కులేదని పాకిస్థాన్ అధికారులు భావించినట్లు యీ వేళ లోకసభలో ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ తెలియ బరిచారు.

కాని యీ విచిత్రాభిప్రాయంవల్ల ఇండియా తనఆక్షేపణ తెలిపిందిగాని సరిహద్దు పోలీసులు మాత్రం షెడ్యూల్డు కులవారి పాస్‌పోర్టు లిన్ని స్వాధీనం చేసుకుంటున్నట్లు కూడా నెహ్రూ అన్నారు.

మార్చి 18న కొందరు హిందువులిన్ని వలసరాకుండా పాకిస్థాన్ అధికారులు ఆపిన విషయంపై శ్రీనారాయణదాస్ ఒక ప్రశ్న వేయగా ప్రధాని నెహ్రూ ఆ విషయం నిజమేననీ 44 గురు హిందువులకులూహోర్ లోని డిప్యూటీ హైకమీషనర్ (ఇండియా) సర్టిఫికెట్లు ఇచ్చినా పోలీసులు ఆపివేశారు అని వివరించారు.

ఈ విషయమై లాహోర్‌లోని డిప్యూటీ హైకమీషనర్ గవర్నర్‌ను, ముఖ్యమంత్రినికలిసి మాట్లాడారనీ, తర్వాత కరాచీలోని భారత హైకమీషనర్ కూడా పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు సాగిస్తున్నారనీ నెహ్రూ తెలియబరిచారు. ఏ సందర్భాలలోనైనా పాకిస్థాన్ అధికారులు షెడ్యూల్డుకులాల వారిని హింసించు క్రింద పరిగణించబడుతున్నట్లు తెలిసినదీ లేనిదీ తనకు జ్ఞాపకం లేదనీ కాని హరిజనులకు హిందువులమా తేడా చూపారనీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబిస్తూ తెలియ బరిచారు.

పాకిస్థాన్‌లో ఎందరు షెడ్యూల్డు కులాలవారున్నారన్న ప్రశ్నకాయన వివరాలు కచ్చితంగా చెప్పజాలనుగాని పశ్చిమ పాకిస్థాన్ కొండ ప్రాంతాలలో 10 వేల మందిషెడ్యూల్డు కులాలవారున్నట్లు అంచనాఉన్నదని తెలిపారు. వీరిలో 2500 మంది ఇండియాకు రావాలనుకుంటున్నారట-

తూర్పు బెంగాల్‌లో షెడ్యూల్డు కులాలవారికి యీ ఆటంకాలు లేనప్పుడు పశ్చిమ పాకిస్థాన్‌లో ఎందుకుండాలి అని ఒకరు ప్రశ్నవేశారు. దానికి నెహ్రూ జవాబిస్తూ తనకువివరాలు తెలియవుగాని అక్కడ షెడ్యూల్డు కులాలవారు చాల ప్రధానమైన పనులను నిర్వహించేవారు కనుక వారు వచ్చివేస్తే అక్కడ బహుశా కష్టాలేర్పడవచ్చునన్నారు.

ఎన్-సి ఛటర్జీ: షెడ్యూల్డుకులాల హిందువు ను కుతం మార్చ ప్రయత్నాలు జరిగాయా?

నెహ్రూ: ఆ విషయం నాకేమీ తెలియరాలేదు.

ఇంతకుముందు మరో ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ మంత్రి శ్రీ చాందా పాకిస్థాన్‌కొండప్రాంతాల నుండి 2500 మంది ముస్లిమేతరులు ఇండియాకు రావాలనుకుంటున్నారని విషయాన్ని వెల్లడించారు-

(యు-పి-ఐ)

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

శుక్రవారం, మార్చి 30

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమవివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 జి. పంకజమ్మాల్ 7-45 శ. వా., 8 00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 మాధవరావ్ పోతే దార్: ఖయాల్ అసావరీ దృత్ తీన్‌తాల్) 8-45 అజీజ్ అహ్మద్ ఖాన్: ఠుమ్రీ ఖైరవి దాద్రా 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఠుమ్రీ; ఫుజల్ (భ), 12-50 శు. వా., 1-00 మహిళాసమాజం నిర్వహణ: వి. ఎస్. రమాదేవి రాజ్యమేలిన స్త్రీలు: రాణి తారాబాయ్ ప్రసంగము బాల్య మరణము బడికి పోవుట ప్రసంగము సమాహారము: వందని ఆహారపువిలువ ప్రసంగము గృహనిర్వహణసూచనలు ఆర్. శాలసరస్వతీదేవి (భ), 1-45 నాదస్వరం (భ), 1-50 శ. వా., 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 అజీజ్ అహ్మద్ ఖాన్: ఠుమ్రీ తిలాంగ్, దాద్రా 5-45 జహీద్ లతీఫ్: సితార్ రాగ్‌యమన్ కల్యాణ్ 6-00 మరాఠీ కార్యక్రమం 6-30 రాగరంజని (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి: పి. విశ్వనాథం 7-00 శ. వా., 7-15 గ్రామసీమ వ్యవసాయపశు, ఆరోగ్య విషయములపై శోతల ఉత్తరాలకు జవాబులు 7-45 మధురై మణి అయ్యర్ మద్రాస్‌నుండి రికార్డు) 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 పి. విశ్వనాథ్; అష్టపదులు 9-45 జహీద్ లతీఫ్: సితార్ రాగ్ యమన్ కల్యాణ్ 10-00 సమశాస్త్రీకృతి రాగాలు సంగీతరూపకము నిర్వహణ: ఎమ్. ఆర్. గౌతమ్ 10-30 ప్రసారసమాప్తి.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 28

ఇండియాలో 1938 వ సంవత్సరంనుండి 1953 వ సంవత్సరంవరకు నగటున మనిషికొక్కంటికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నూటికి నూరు వంతుకు అభివృద్ధి అయినట్లూ, 1938 లో నెలకు ఉత్పత్తి 28 కోట్ల 30 లక్షల కిలోవాట్ గంటలు ఉండగా, 1953 జనవరిలో ఉత్పత్తి 53కోట్ల 60లక్షల కిలోవాట్ గంటలకు పెరిగిందనీ, "ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికలు" అనే కరపత్రంవల్ల తెలుస్తున్నది.

కేంద్ర జలవిద్యుత్తు కమిషను వారు ఇటీవల జరిపిన సర్వేల వల్ల దేశంలో ఒక కోటి 17 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ కరపత్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన సమాచారం సవివరంగా పొందుపరుపబడ్డది.

3,965 కోట్ల టన్నుల నాసిరకం బొగ్గు గనులలో నిక్షిప్తమై ఉందనీ, యీ బొగ్గును థర్మల్ స్టేషన్‌లలో వినియోగించడం అవసరమనీ, హెచ్చరిక చేయబడింది. ఇండియాలో 1953 లో థర్మల్ స్టేషన్‌లలో 30 లక్షల టన్నుల నాసిరకం బొగ్గు ఉపయోగింప బడింది. ఇటీవల సింధ్రీలోను కాకాలోలోనూ తక్కువరకం బొగ్గును ఉపయోగించే థర్మల్ స్టేషన్లు రెండు నెలకొల్పబడ్డాయి.

1953 లో థర్మల్ స్టేషన్‌లలో నగటున కిలోవాట్ గంటకు 1.93 పౌండ్ల చొప్పున బొగ్గు వినియోగింప బడింది. 1947 లో ఖర్చు అయిన లేబుకంటే ఇది 0.15 పౌండ్లతక్కువ.

స్టాలిన్‌పై విమర్శ

మికొయాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28

సోవియట్ రష్యాఉప ప్రధాని మికొయాన్ నిన్న యిక్కడ సోవియట్ రాయబార కార్యాలయంవారే ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ రష్యాలో స్టాలిన్‌పై ఇటీవల చెలరేగిన విమర్శల్ని గురించి ఒక అధికార ప్రకటన చేశాడు.

రష్యాలో స్టాలిన్‌కు లభించిన చరిత్రాత్మక స్థాయి కేమీ కొదువలేదనీ 20 వ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ స్టాలిన్ కావించినకొన్ని చర్యలను కాలగతిదృష్ట్యా విమర్శించి ఉందనీ పార్టీని బలపరచడానికి అవి మర్మ అవసరమనీ మికొయాన్ అన్నాడు.

స్టాలిన్‌పై విమర్శ అనే విషయం పూర్తిగా రష్యా ఆంతరంగిక సమస్య అనీ యితర దేశాలలో దీనికి సంబంధంలేదనీ మికొయాన్ పేర్కొన్నాడు.

మికొయాన్ తన గోష్ఠిలో ఇటువంటి విప్లవం రావడం అవసరమే నన్నాడు. స్టాలిన్‌ను గురించి ఎన్నో మంది విషయాలు ఎన్నోసార్లు ఇదివరకు చెప్పేఉన్నారు. కానిఇప్పుడు వచ్చిన విమర్శను కొందరుసోవియట్ ప్రజలు మామూలుగా స్వీకరించగలిగారు. కొందరు చెడుగా భావించారు. జార్జియాలో కొన్ని సంఘటనలు జరిగినమాటనిజమే స్టాలిన్‌ను గురించిన విమర్శవినశం సోవియట్ ప్రజలకు ఇదే ప్రథమం కనుక వారి కళ్లోలం సహజమైనదేనని ఉపప్రధాని మికొయాన్ అన్నాడు.

నిన్న సోవియట్ ఉపప్రధాని మికొయాన్ వాణిజ్య వ్యాపారాల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, సహజ సంపత్తి శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయలతో చర్చించాడు. ఈ చర్చలు సంతృప్తికరంగానే సాగాయని ఆయన తెలిపాడు.

ఇది చేతలయుగం

శ్రీ రాజలింగంగారి స్పష్టీకరణ

మానుకోట, మార్చి 28

స్థానిక యువజన, కాంగ్రెసు కార్యాలయములో ఇటీవల జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో పబ్లిక్ వర్క్సు శాఖాభిపతుంత్రి శ్రీ ఎం ఎస్. రాజలింగంగారు ఉపన్యసిస్తూ భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత దేశంలోని పాట్టలకు ఉపన్యాసాల గొడవతగ్గిందన్నారు. నిజమైన ప్రజాసంస్థలు ముఖ్యంగా కాంగ్రెసు సంస్థ రాజకీయ ఉపన్యాసాలను చాలించి దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆర్థిక సాంఘిక రంగాలలో దేశాన్ని అభివృద్ధి పరచుటకు బహుముఖ కృషిజరుపుతున్నదనిని. దేశసంపదను అంచనా వేసి గౌరవ ప్రతిష్ఠలు యినుమడించగల బృహత్పణాళికలను రచించి పంచవర్ష ప్రణాళికల రూపంలో కృషి చేయుచున్నాము. యీ ప్రణాళికల విజయం పరిత్రిభారతీయుని సహయంపై ఆధారపడియున్నది. ప్రజలకు ఈప్రణాళికల విషయంబోధించి తను శక్తిని కలిగించి దానిని విజయవంత మొనర్చుటకు మన నాయకులు పార్టీ కక్షలకు, మతసిద్ధాంతాలకు తావులేని ఒక స్వచ్ఛందసమాజాన్ని ఏర్పాటుచేయుటకు భారత సేవక్ సమాజ్‌ను నెలకొల్పారని అన్నారు. యింతవరకు భారతసేవక్ సమాజ్ దేశోన్నతికై యొనర్చిన అఖండ సేవనుగ్గడిస్తూ కార్యకర్తలు ఉపన్యాసాలు చాలించి చేతలకు మరలి సమాజ్ ద్వారా నిర్మాణరంగంలోకి రావలసిందిగా శ్రీరాజలింగంఉద్బోధించారు.

యింట రేమ్ సమల్ టూరిస్టు క్లబ్‌లో బౌద్ధ భారతసేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశంలో మంత్రిగారు మాట్లాడుచు యీ తాలూకాకు నేషనల్ డెవలప్‌మెంటు బ్లాక్ మంజూరి విషయం బహిర్గతపరచి కలెక్టర్ మరియు గవర్నమెంటు గారు ఈబ్లాక్‌లోకి రాదగు [illegible] చుకుంటున్నారనియు గ్రామాలలోని వారు యీ అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని తమ తమ గ్రామాలను రూపొందించుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. కావలసినవన్నీ ప్రభుత్వాన్ని చేసిపెట్టకుండా మీరుకూడా సహకరించుకుంటేప్రభుత్వం మీకోరికలన్నీ తీర్చగలదని నుడివిరి. భారతసేవక్ సమాజ్‌ను పూర్తిగా అర్థంచేసుకొనుటకు తనకు దాదాపు (15) మానములు పట్టిందనియు తామే యీ జిల్లాకు భారత సేవక్ సమాజ్ ఆర్గనైజర్ అయి కూడా యీ తాలూకాకు రాలేదనియు యిప్పుడు సమాజ్‌గురించి కొద్దో గొప్పో తెలుసుకున్నానని దాని ద్వారా నిర్మాణరంగానికి సంబంధించిన వరకు నిర్మాణాత్మకమైన సూచనలను యివ్వగలనని సెలవిచ్చారు. తదుపరి జిల్లా భారత్ సేవక్ సమాజ్ సహాయ ఆర్గనైజర్ శ్రీబండారు చందమౌళీశ్వర్ రావుగారు కూడా భారత్ సేవక్ సమాజ్ గురించి ఉపన్యసించారు.

(ఓ. వి)

లేఖావళి

మునిసిపల్ ఎన్నికలు

ఆర్యా!

ఈమధ్య హైదరాబాదునగరంలో జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాలు ప్రతివానికి ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

ఈసంవత్సరము మున్సిపల్ సంఘము క్రొత్త పథకాలలో చూపించిన మమత అవిన్నరణీయము-విద్యా విషయాలలో నేమి ప్రజోపయోగ వ్యవహారాలలో నేమి, విశూత్రం ముందుకు నడిచినట్లు కనబడదు

పేరు గ్రంథాలయాలకు సహాయం గావించటంలో క్రొత్త పంథానను కించినారు. వచ్చిన అప్లికేషన్స్ ఒక పోటేర్చి కట్టుమూసుకొనిమార్కు చేస్తూ వెళ్ళినారు. గ్రంథాలయాలను దర్శించటం విమర్శించడం అనే వ్యవహారం గిట్టలేదు. కొన్ని రోజుల తర్వాత 'మీ గ్రంథాలయానికి సహాయము లభించినదు' అనే పత్రము పంపే కష్టం మాత్రం పైన చేసుకొన్నారు. ఈసందర్భంలో వీరవలంబించిన విధానమెట్టిదో తెలియదు. కాని ఎవరుకూడా "పైరవీ" చేయకల్గితే వారిదే పైచెయ్యిఅనే వ్యవహారం కూడా నడుస్తుంది.

ఈవిషయమటుంచి ప్రతివీధులో పీరు సాగించే నిర్మాణ కార్యక్రమం విచిత్రంగావుంది. ఎటుచూచినా రోడ్ల నిర్మాణం, మూత్ర శాలలు కూడా చేయడం, నీటి పంపులు ప్రారంభింపబడినవి. కాలువరకు అసంపూర్ణంగా విడిచిపెట్టి, క్రొత్త వీధులలోన ప్రారంభింపబడటంవల్ల దీని ఔచిత్యం అర్థమవుతుంది.

ఒక వారం క్రిందట ఒక రోగి ఉస్మానియా హాస్పిటల్ ముందు ఒక మనుషుడు సేవచేస్తుంటే పడిపున్నట్లు గుపించినాడు. అడిగి తెలుసుకుంటే, హాస్పిటాల్‌లో చేర్చుకొనకపోతే అశక్తతచే అక్కడనే పడిపోవలసినందున ఇక తన పేరూ "నా" యనువారులేక పడ్డానని చెప్పినాడు. లేచి కూర్చోలేని పరిస్థితిలో నున్నాడు. అతనిని చూచినవారు లేరు. తీరా పెద్ద డాక్టరుగారి వద్దకువెళ్ళి పరిస్థితి పట్టుకుంటే "రూంక లేద" న్నాడటగ! వీదలంటే అందరికీహీనమే, కనుక కొన్నిలక్షల మాత్రమేం జేస్తారు వారిని గూర్చి.

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కవితలు అనూ, ఖర్చులు వీరి హయాంలో జరిగిన కార్యక్రమాలు ఈ మాసారంభంనుంచి ప్రారంభమయినాయి.

ఇట్లు

అంబరిష్, షంషీర్ గంజ్

ది/ 27-3-56

తెలుగు ప్రదేశ్ పేరు మంచిది

ఆర్యా!

ఆంధ్ర-తెలంగాణ విలీనీకరణ నూతన రాష్ట్రమునకు, తెలుగు ప్రదేశముఅని పేరుపెట్టుట సముచితము 'తెలుగు' పదము విశాలభావాన్ని తెలియజేయుచున్నది జాతి, రాష్ట్రముల పేర్లు భావనుబట్టి యుండాలి. 'ఆంధ్ర'అను పదము ఒక వ్యక్తిపరంగా వచ్చినది. 'తెలుగు' అనేక జాతుల సమ్మిళితమును తెలియజేయుచున్నది. తెలుగు భాషను మాట్లాడువారందరును తెలుగువారు, తెలుగువారు నివసించు ప్రదేశమునకు తెలుగుదేశమని పేరుండుట సమంజసము- భాషనుబట్టియే ప్రస్తుతము మనము నివసించుచున్న ప్రాంతమునకు 'తెలంగాణ'మని పేరిడిరి.

ఇదేవిధముగా బెంగాలీలకు-బెంగాలు; మహారాష్ట్రులకు- మహారాష్ట్రము; తమిళులకు-తమిళనాడు; కన్నడులకు- కర్నాటకముఅను రాష్ట్రము లేర్పడినవి. ఇదేవిధముగా మన మూతన రాష్ట్రమునకు, తెలుగు ప్రదేశ్ అని పేరు పెట్టుట మంచిది.

మన పూర్వీకులు తమ రచనలలో తెలుగు భాషయని యే వాడిరిగాని ఆంధ్ర భాషయని వాడియుండలేదు

ఉదాహరణలు: "వల్లు పూనలు గల రేని లెంకవని జాను తెనుంగున విన్నవించెదన్" పాల్కురికి సోమనాథుడు. "తెనుంగునన్ మహాభారత సంహితా రచన బంధురుడయ్యె" నన్నయ- "దేశ భాషలందు తెలుగు లెస్స" శ్రీ కృష్ణ దేవరాయలు "దేశ కవిత బుట్టించి తెనుంగున నిలిపి" నన్నిచోడుడు.

ఇట్లు

శ్రీమతి యస్. చంద్రకళ

ధాన్యం హెచ్చు ధరలు

ఆర్యా!

కేంద్ర మరియు స్థానిక రాష్ట్ర బడ్జెటుల సమీక్ష 1949 సంవత్సరమున మనము అనుభవించిన ఆర్థిక క్లిష్ట పరిస్థితిని సూచించుచున్నది. తరుగును యొసుకొనుటకై మన జాతీయ ప్రభుత్వము ప్రజా సౌహార్దమున కవసరమగు పదార్థములపై పన్నుల విధింప నవసరమును కలుగజేయుచున్నది. అట్టితరి ప్రజలలో అసంతుష్టి ప్రత్యక్షముగ గాకపోయినను పరోక్షముగనైనను హెచ్చింపజేయును. గత రెండు సంవత్సరముల ధాన్యపుసంట సాధారణమునకన్న హెచ్చుగనున్నది. అందుచే ధన కాంక్షగల వ్యాపారస్థులు దీనినగమనించి వారి వద్దనున్న నిలువ హెచ్చు ధాన్యమును బ్యాంకు గోదాములలో నిలవజేసి ధాన్యములధర హెచ్చుతరి వాటిని ఉపయోగించి హెచ్చులాభములను పొందచూచుచున్నారు.

ప్రజారాజ్యమును మన ప్రభుత్వము సర్వజన సమానధన సంఘమునకై కృషినలుపునదియై యున్నది. అట్లగుట బట్టి ధనకాంక్షగలవ్యాపారస్థులు అధికముగ ఆహార సరకుల నిలువచేసి అధికలాభము పొందకుండ జాగుట తగినదర్యతీసికొనుటత్యావశ్యకము. ఇట్లునిలువయుంచిన ధాన్యమునిమిత్త కొలము గడచినతర్వాతనిరుపయోగమై కొల్చివేయవలసివచ్చును

ప్రజా నాయకుల పరస్పరసంప్రదింపులచే పరిస్థితులు జారుపడగలవని జనసామాన్యము ఆశించుచున్నారు. ఆహార ధాన్యముల దిగుమతి అరగట్టుట యొక యత్నమును నిలువ ఆహారధాన్యముల హెచ్చుభూయిష్ఠముగ యావద్దేశమునకు సరఫరాచేయుట మరియొక యత్నమును అయియున్నది. అధిక ఆహార ఉత్పత్తిని తగిన కట్టుదిట్టములోనుంది జనసామాన్యము హెచ్చుధరల కొనకుండయుపయోగపడునటుల జేయబడునుగాక!

పేదలు జనసామాన్యము సంఘమునకు పన్నుముకవంటి వారైయుండి ప్రభుత్వాదాయము పొనగూర్చుచుందురు. అట్టి వారిక్షేమము పెడ్రోనకు పెట్టక రక్షించుట ప్రజాప్రభుత్వ విధ్యుక్త ధర్మము బాధ్యతయునై యున్నది.

సికింద్రాబాద్ ఇట్లు

27-3-1956

యస్. శ్యామరావు

హిందూ వివాహ చట్టము

ఆర్యా!

"మనరాష్ట్ర- కేంద్ర ప్రజాప్రతినిధులు నలుపుచున్న శాసనములు, చట్టవిదూరులు కాకుండా ప్రజల కాదుటలేదు. అందుచేత వారొనర్చు శాసనములు ప్రజాహితార్థము గావించినవిగా తోపక కేవలము శాసనసభ్యులన్న పేరును సార్థకముజేసికొనుటకు మాత్రమేఅని తోచుచున్నది. ఏలయన "వివాహచట్టముల బిల్లు" శాసనసభలో ప్రవేశపెట్టబడి 2,3 సంవత్సరములు అనేక చర్చలు జరిపి, వాదోప వాదములు జరిగిన తరువాత తుదకు పార్లమెంటు ఒక అభిప్రాయముతో సవరించి చట్టము గట్టెక్కినది కాని యీచట్టముకొన్ని ప్రాంతములందుమాత్రమే ఆదరింపబడుచున్నది.

పెక్కుచోట్ల అమలు జరుగుట లేదు. సామాన్య ప్రజానీకమునకు అటపట్టయిన పల్లెటూర్లలో ఏమాత్రి మాచరింపకుండుటలేదు. చట్టవిరుద్ధములయిన బాల్యవివాహము లెన్నియో జరిగినవి, జరుగుచున్నవి, జరుగనున్నవి, పల్లెగానములలోయింతకు మున్న వలెనే 78 సంవత్సరముల బాలబాలికలకు వివాహములు జరుపబడుచున్నవి. లగ్నమనేపేరిట భగ్నమగుచున్న పిల్లలు నాయకుల అధికారులదృష్టికి వచ్చుట లేదు, నీతి, నిజాయితి, విద్యాదిరంగాలలో కొంకబడియున్నవారిని పైకి దెచ్చుటకు ప్రభుత్వమెంతకృషి సల్పినను నిరుపయోగమేయగుచున్నది. దీనికి ముఖ్యకారణము అధికారులు కన్నులుమూసుకొని యోగధ్యానము చేయుటయే దేశాభివృద్ధికి కీలకస్థానమైన పల్లెటూళ్లెంతవరకు పరిష్కరింపబడవో అంతవరకు దేశము బాగుపడదు; పంచవర్షప్రణాళిక ఉద్దేశ్యము పూర్తికానేరదు కాన తమ అధికారాన్ని సద్వినియోగపరుపవనట్టి అధికారులమారముంచి, బాల్యవివాహనిషేధ చట్ట సవరణలలో కి వచ్చునటుల పత్యేరచర్యలనైకొని తగు కట్టుదిట్టములు గావింతురా మనవి చేయుచున్నాను.

ఇట్లు

సంఘ సంస్కరణాభిలాషి

దుర్బాక 23-3-56

అమ్మకపు ప్రకటన

షక్కర్ నగర్ మా ఫ్యాక్టరీ యందు యున్న 60,000 పాత గోనెసంచులు కొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దరఖాస్తులు 1956 ఏప్రిల్ 5 వ తేది మధ్యాహ్నము లోపు మాకు అందజేయవలెను. పై నుదహరించిన గోనెసంచులు 1956 మార్చి 27 నుండి 31 వ తేది మధ్యన మా ఫ్యాక్టరీ యందు తనిఖీచేసుకొనవచ్చును.

పూర్తి టెండరు లేక సగభాగము కాని ఏ కారణము చూపకయే రద్దుపరుపబడును. మరియు వాణిజ్య వ్యవహారములు పూర్తి చేయబడును.

సేల్సు డిపార్టుమెంట్

ది నిజాం షుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.

ఆబిడ్‌రోడ్,

హైదరాబాద్-(ద)

4 వ మహత్తర వారము

సెలెస్టియల్ వారి

"జగద్గురు

శంకరాచార్య"

జమ్‌బుల్ మహల్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 3-30 గం॥ విడుదల.

ప్రజలకోరికపై తిరిగి తెరపైకి రాబడుచున్నది.

ఫిలిమిస్తాన్ వారి

"నాగిన్"

నటవర్గము: వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, ముబారక్, జీవన్, క్రిష్ణకుమారి.

అశోక్ టాకీస్ హైదరాబాద్.

ఫిలిమిస్తాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్

నేటి రాత్రి నేటి రాత్రి

షాపిక్చర్స్ వారి

"ఇంద్రసభ"

తా: చిత్రా, హీరాలాల్, అమిత, రూప్‌మాల, దిల్‌జిత్, రామ్‌సింగ్.

స్టేట్ పిక్చర్ హౌస్ సుభాష్

హైద్రాబాద్. హైద్రాబాద్. ముషీరాబాద్.

నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

(TruPix.) మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

ప్రతివారు ఈ చిత్రమును ఆనందించు అద్భుత చిత్రం.

ఫిలిమ్‌డన్ సమర్పించు

"జల్లాద్"

తారలు: మునవర్ సుల్తాన, వీన, నాసిర్, తివారి, ఎస్. నజీర్, గోప్. సంగీతము: నాషాద్.

ప్యారడైజ్ సికింద్రాబాద్.

యాకుత్‌మహల్ హయిద్రాబాద్. జి యా హయిద్రాబాద్.

ఫిలిమ్ షో రిలీజ్.

ప్రకటన

మహాయుక్తకోర్టింగ్

కోటి, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్-దక్కన్.

వేసవిలో చల్లని కేంద్రము.

సుల్తాన్ బజార్ కోటీలో,

అన్ని వ్యాపార సంస్థలకు, విద్యార్థులకు

అందుబాటులో యున్నది.

హాయిగా సుఖప్రదమైన ఏర్పాట్లతో నిర్మించబడినది.

అన్ని రకముల చల్లని పానీయములు లభించును.

(పార్టీలకు మా ప్రత్యేకత)

నేడు మాత్రమే.

సారథివారి 'రోజులు మారాయి'

(తెలుగు)

తారలు: నాగేశ్వరరావు, జానకి, రేలంగి.

నృత్యములు:- వహీద రెహమాన్. దర్శకత్వం: తాపిచాణిక్య

ప్యారడైజ్ సికింద్రాబాదు

Cima. ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి 10 వ సంయుక్త వారము. నేటి రాత్రి

రోజుకు రోజుకు ప్రఖ్యాతి గాంచుచున్నది. ప్రతి పాట ప్రతి సీను మిమ్ములను జ్ఞాపకముంచుకొనునట్లు చేయును.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

'ఏక్ - హి - రస్తా'

తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, జీవన్.

దిల్‌షాద్ హైద్రాబాద్.

అజంతా సికింద్రాబాదు.

ఖద్దరు అభివృద్ధి

కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, మార్చి 28

ఖద్దరు పరిశ్రమను అభివృద్ధిచేయడానికి భారతప్రభుత్వ అఖిల భారత ఖద్దరు గ్రామ పరిశ్రమల సంస్థకు 43 లక్షల రూపాయలు గ్రాంటుల రూపంలోనూ, 16 లక్షలు ఋణాల రూపంలోను మంజూరు చేసింది. పై మొత్తాలలో ఖద్దరు అమ్మకంపై రూపాయకు 3 అణాలచొప్పుననబ్బే దీకి 30 లక్షలరూపాయలు వినియోగించబడుతాయి. వస్త్ర స్వయం సమృద్ధిపథకానికి 4 లక్షలు సబ్సిడీ యివ్వబడుతుంది. ఖద్దరుపరిశ్రమకు అవసరమైన పరికరాలను చవుకగా యివ్వడానికి 2 లక్షలరూపాయలు, చేతితోవడికే పరిశ్రమను పెంపొందించడానికి ఒకటిన్నరలక్షల రూపాయలు, వడుకు పోటీలు నిర్వహించి బహుమతులుఇవ్వడానికి, 30 వేల రూపాయలువ్యయపరచబడుతాయి.

మైనారిటీలు

వలసపోవద్దు

మౌలానా వాసానీ అభిప్రాయం

కొమిల్లా, మార్చి 28

తూర్పు బెంగాల్‌లో మౌలానా వాసానీ మాట్లాడుతూ పాకిస్థాన్‌లోని హిందూ ప్రజలు పాకిస్థాన్ విడిచి వలసపోయి దలిచినట్లయితే ఆ అభిప్రాయాన్ని విరమించవలసిందని కోరారు.

కొమిల్లాలో 26 వ తేదీన జరిగిన బహిరంగసభలో మౌలానా వాసానీ మాట్లాడుతూ పాకిస్థాన్‌లోనున్న ప్రజలు భూములు, గృహములు కలిగియున్నారనీ అందుచే ఏవిధముగాను ఆదేశమును విడువరని ఆయన చెప్పారు.

కాశ్మీరు సమస్యపై మౌలానా వాసానీ మాట్లాడుతూ ప్రజలూ, ప్రభుత్వము సహకరించితే గాని ఈసమస్య పరిష్కారం కాదని అన్నారు.

(యు- పి- ఐ)

పి. ఎస్. పిక్చర్స్ సమర్పించు

మిస్టర్ - కుబేర

తారలు:
★ శ్యామ
★ రంజన్
★ భగవాన్
★ ఓంప్రకాశ్
★ సుందర్
★ రూప్‌మాల
★ కుమ్‌కుమ్
★ రణ్‌ధీర్
★ చంద్రశేఖర్

దర్శకత్వం:
ఎస్.పి.బక్షి

సంగీతం:
హసన్‌లాల్
భగత్‌రామ్

పాటలు:
నక్షబ్

రేపే సా॥
3-30 గం॥

గొప్ప విడుదల.

కమల్
హైద్రాబాద్.
మినర్వా
సికింద్రాబాద్.
మరియు
రాజరాజేశ్వరి
వరంగల్.

మ్యూజికల్ ఫిల్మ్స్
విడుదల.

TrupiX.

మధ్య ఆసియా జానపద నృత్యాలు

రచన :- తీమారాత్కా చెంకో

ప్రతి నృత్య కళారూపం జానపద నృత్యాల నుండే ఉద్భవిస్తుంది. బహు జనాదరణ పొందే రంగస్థల నృత్యాలు వాటిపైనే ఆధారపడి వుంటాయి. కాని యీ నాట్యకళా రూపంలో జానపద స్వభావం రంగస్థలావసరాలకు తగినట్లుగా కొంత వరకు మార్పుపొందుతుంది. జానపద నృత్యాలు, శాస్త్రీయ నాట్యకళ, శాస్త్రీయ నృత్యాలపై ఆధారపడిన నృత్యనాటకాల సంపదను పెంపొందజేస్తాయి.

నృత్యాలు ప్రజల జీవితం, ఆచారాల నుండి ఉద్భవించి వారి స్వభావాలను ప్రతిబింబిస్తాయి. సోవియట్ దేశంలో జానపద నృత్యాల అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యము యివ్వబడుతూంది. సోవియట్ దేశంలోని భాగమైన ప్రతి రిపబ్లిక్కు, ప్రతి జాతి తమ తమ ప్రత్యేక నృత్యాలనూ, పాటలు, సంస్కృతినీ కలిగి వున్నాయి.

ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్, తుర్క్‌మేనియా, కజఖిస్తాన్ తదితర మధ్య ఆసియా రిపబ్లిక్కులలో నృత్య కళాభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడుతూంది. ప్రత్యేకంగా యీ రిపబ్లిక్కులలోని నృత్యాలకూ, వాటికొన్ని మండలాల్లోని నృత్యాలకూ కొన్ని సారూప్యాలు, అనేక విశిష్ట లక్షణాలు ఉన్నాయని తెలియజేయవలసివుంది.

ఉదాహరణకు ఉజ్బెకిస్తాన్‌లోని ఫెర్ఘానా నృత్యాలు ఖొరెజ్మ, బోఖ్రా, ఉయిగురియా నృత్యాలకు చాల భిన్నంగా వుంటాయి.

ఫెర్ఘానా లోయ నృత్యాలు ప్రధానంగా సంగీత సంబంధమైనవై వుంటాయి. సులభమూ, మృదువు అయిన మార్పులతోను, హస్తపరిభ్రమణా విన్యాసాలతోనూ, శరీరాన్ని వెనుకకు వంచుటద్వారానూ యీ నృత్యం చేయబడుతుంది. ఒక భుజంనుండి మరొక భుజానికి తిరగకుండానే శిరస్సు ఊయలలూగే కదలిక యీ నృత్యాలలోని ప్రత్యేక లక్షణం—ఉజ్బెక్ స్త్రీల ప్రత్యేకతలను ఫెర్ఘానా స్త్రీల నృత్యం ప్రతిబింబింపజేస్తుంది. విధ శ్రమా ప్రక్రియలను శృంగార రూప కల్పన చేయడానికి హస్తాం కదలికలు ఉపయోగింపబడతాయి. ఉదాహరణకు "ఫఖ్తకోర్", అనగా పత్తి త్రుంచడం, సమష్టి వ్యవసాయ క్షేత్రపు పత్తితోటలో పత్తి త్రుంచే వ్యక్తి తేలికగా తోట మధ్యనుండి కదులుతూ, పత్తి త్రుంచడాన్ని యీ నృత్యం చిత్రిస్తుంది. బాగా పండిన పంటను చూసి పరమానందాన్ని పొందుతూ ఆమె నృత్యంచేస్తూ పత్తిని తోటనుండి తీసుకు వెళ్తుంది. "ఫఖ్త" నృత్యానికి అనేకమంది నర్తకులు కావలసి వుంటారు. అందులో కొందరు ఎదుగుతున్న పత్తిమొక్కల పాత్రను ధరిస్తారు. ప్రారంభంలో పడుచులు మోకాళ్ళ మీద నిలచి, గాలివాటుకు కదులుతున్నట్లుగా ప్రక్కలకు ఊగుతుంటారు. తర్వాత వారు లేచి "పత్తి కాయలను విచ్చుకొంటారు." అనగా ముడిచిన వారి చేతివేళ్ళను విచ్చి, పదేపదే తమ స్థానాలను మార్చుతూ హస్తవిన్యాసాలతో నెమ్మదిగా, లలితంగా నృత్యం చేస్తారు. ఉజ్బెక్ జానపద నృత్యాలు చాల మట్టుకు నద్యోకల్పనతో కూడి వుంటాయి. వాటి తీరు నర్తకుల కల్పనపై ఆధారపడి వుంటుంది. తాళం, అనేకమైన వివిధ తాళాల చక్రగతి యీ నృత్యాలలో ప్రధానమైన పాత్రను వహిస్తాయి. నర్తకుడు కదలికల విషయంలో స్వేచ్ఛగా నద్యోకల్పన చేసుకోవచ్చుగాని తాళానికి ఖచ్చితంగా కట్టుబడి వుండాలి. అతనికి తాళాల అనుక్రమం బాగా తెలిసివుండి, ఒక దానినుండి మరొక దానికి మృదువుగా మారుతూండాలి. ఉజ్బెక్ నృత్యాలకు సర్వసాధారణంగా "డొయిరా" అనే తంబురా పక్క వాద్యంగా వుంటుంది. ఈ ప్రక్క వాద్యంతో జరుపబడే నృత్యాలు ఒక ప్రత్యేకతను కలిగి వుంటాయి.

ఖొరెజమ్‌లో స్త్రీలుచేసే నృత్యం ఫెర్ఘానా నృత్యాలకు భిన్నంగా వుంటుంది. ఖొరెజమ్ నృత్యాలు అజేయమైన శక్తినీ, పరాక్రమాన్నీ, సాహసాన్నీ ప్రదర్శిస్తుంటాయి ఇతర ప్రాంతాలలో సాంప్రదాయకంగా వుంటూవచ్చి, విప్లవానంతరం మాత్రమే త్యజింపబడిన మేలిముసుగును అక్కడి స్త్రీలు ఏ నాడూ ధరించలేదు. అందువల్ల వారి నృత్యాలు స్వేచ్ఛతో కూడి, పురుషుల నృత్యాలవలెనే ఉంటాయి. వీర నృత్యాలు ఖొరెజమ్ కళలోని ప్రత్యేకత.

బోఖారా నృత్యాలు (ప్రధానంగా స్త్రీలకు) ఫెర్ఘానా నృత్యాలకంటె దురితంగానూ, భావస్ఫోరకంగానూ వుంటాయి. వాటి సాంకేతిక పద్ధతి కూడా చాల క్లిష్టంగా వుంటుంది ఒకే స్థలంలోనూ, వలయంలోనూ తిరిగే అనేక కదలికలతో కూడి వుంటాయా నృత్యాలు. శరీరం వంపులు తిరగడం వీటిలో తరుచు కనబడే లక్షణం. మణికట్లు తిప్పడంతో బాటు హస్తాలు లలితంగా నర్తిస్తే కదలింపబడతాయి, లేదా చురుకైన కదలికలతో మణికట్లు వెనక్కు తిప్పబడి చేతులు హఠాత్తుగా వెనుకకు చాచబడతాయి. బోఖారా నృత్యాలకు తజికిస్తాన్ ఉత్తర ప్రాంతాలలోని నృత్యాలతో చాలసామ్యాలు ఉన్నాయి.

తజికిస్తాన్ నృత్యాలు భౌగోళిక స్థానాన్నిబట్టీ, చరిత్రనుబట్టీ, ఇతర ప్రజలతోగల సంబంధాలను బట్టీ స్వభావంలో వివిధ రకాలుగా వుంటాయి.

ఉదాహరణకు పామిర్స్‌లో పర్వత ప్రదేశస్థులకు స్వాభావికమైన గంభీరత, పరాక్రమం నృత్యాలలో ద్యోతకమవుతాయి. పురుషుల నృత్యాలు ధీమాతో కూడిన శిరస్సు కదలికలతోను, నిటారుగా నిల్చి పర్వతాల ఏటవాలు ప్రాంతాలలో సహజమైన తేలిక అడుగులతోనూ కూడి వుంటాయి.

తజికిస్తాన్‌కు ఉత్తర దిశలో నృత్యాలు చాల ఉద్వేగంగాను, భావస్ఫోరకంగానూ వుంటాయి. సాంకేతికంగా కూడా చాల క్లిష్టంగా వుంటాయి, అనేక చక్రగతి కదలికలతోనూ, హస్తవిన్యాసాలతోనూ చేయబడతాయి.

కరాటిగిన్, గిస్సార్‌ల నైరృతి మండలాల్లో నృత్యాలు శ్రమా ప్రక్రియను లేదా ప్రకృతి లక్షణాన్ని ప్రతిబింబించే స్వాభావికమైన ప్రత్యేకతను కలిగి వుంటాయి. కొన్ని పశు పక్ష్యాదులను, ఉదాహరణకు కొంగ, కోడె, పందికొక్కు తదితరమైన వాటిని అనుకరించే కదలికలు కూడా వుంటాయి. "రక్స్‌బొటోనా" (దిప్పటోపేతో నృత్యం) అనే ఒక ప్రత్యేకతతో కూడిన స్త్రీల నృత్యం వున్నది, దీనిలో నర్తకి ఊహాకల్పితమైన ఒక దిప్పటోమీద నూది, దారంతో పూలుకుడుతున్నట్లు చేయి కదిలిస్తూ, చివరకి దారాన్ని నోటితో కొరికినట్లు నటిస్తుంది. తర్వాత టోపీని ధరించినట్లు నటించి, ప్రేక్షకుల ముందు నృత్యం చేస్తుంది. "ఉస్మా" అనే నృత్యంలో నర్తకి ఊహాకల్పితమైన అద్దంముందు తన రూపాన్ని చూసుకుంటూ, తన తుదులను దువ్వుకొని జడవేసుకుంటున్నట్లు నటిస్తుంది. ప్రేక్షకుడిని తన అందాన్ని తిలకించ మన్నట్లుగా యిదంతా చేయబడుతుంది.

ఉజ్బెకిస్తాన్ ఖొరెజమ్ నృత్యాలలో తరుచు స్త్రీపురుషులు కలిసి నృత్యం చేసినప్పటికీ, ఉజ్బెక్ తాజిక్ నృత్యాలు విధిగా యువకుల చేత, యువతుల చేత వేరువేరుగా చేయబడతాయి. తాజిక్ నృత్యాలకు "డొయిరా" లేదా జాతీయ జంత్ర సమ్మేళనం ప్రక్క వాద్యంగా వుంటుంది.

ఉజ్బెక్, తాజిక్ నృత్యాలు సర్వత్రా ఆదరణను చూరగొన్నాయి. ఆ రిపబ్లిక్‌లలోని థియేటర్లు యీ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించే నృత్య నాటకాలను వేస్తున్నాయి. "డుగులా" అన్నది తజికిస్తాన్ యొక్క మొట్టమొదటి జాతీయ నృత్యనాటకం. తాజిక్ కళోత్సవం సందర్భంలో అది 1941 లో మాస్కోలో ప్రదర్శింపబడింది. తరువాత "లైలా మజ్నూ" అనే నృత్య నాటిక గఫార్ వాలామత్ జాదె చేత ప్రదర్శింపబడి, స్టాలిన్ బహుమానాన్ని పొందింది, "గుల్యాన్‌నామ్" "అక్ బెల్యాక్" అనేవి ఉజ్బెక్ నాట్యరంగంలోని ఉత్తమ నృత్య నాటకాలు. మధ్య ఆసియా రిపబ్లిక్కులు అన్నీకూడా వాటి నృత్యాలకు ప్రసిద్ధి గాంచాయి. తుర్క్‌మెన్, కిర్గిజ్ నృత్యాలు ఆయాప్రాంతాల ప్రజల జాతీయ లక్షణాలను చిత్రిస్తూ ప్రత్యేకతను కలిగి వుంటాయి. కాని యీ నృత్యాలన్నిటినీ వివరించాలంటే చాలా వ్యాసాలు వ్రాయవలసి వుంటుంది. సోవియట్ నృత్యనాటక కళా ప్రవీణులు సోవియట్ దేశజాతులన్నిటి నృత్యాలకు సంబంధించిన వివరాలను కష్టపడి సేకరిస్తున్నారు. ఈ పనిలో చలనచిత్రాలు అమూల్యమైన సహాయం చేస్తున్నాయి. సోవియట్ దేశంలోని వివిధ మండలాలలో ఒక ప్రాంతంవారు మరొక ప్రాంతంలో పరస్పరం తరుచు జరిపే పర్యటనలు గూడా ఇందుకు తోడ్పడుతున్నాయి.

వివిధ సోవియట్ జాతుల సంస్కృతులు పరస్పరం వాటిసంపదను వృద్ధి చేసుకుంటూండగా, అవి నూతనమైన ప్రత్యేక లక్షణాలను పొందుతున్నాయి. జీవితంలోని తదితర విషయాలవలెనే నృత్యాలు మారుతూ, అభివృద్ధి పొందుతూ, పరిపూర్ణత్వాన్ని పొందుతాయి. తమ జాతీయ లక్షణాలను పోగొట్టుకోకుండానే నూతన విన్యాసాలను చేర్చుకుంటాయి.

సెంట్రల్ రైల్వే

హరిద్వార్ వద్ద అర్ధకుంభ మేళ

డ్యూటీలో నున్న మిలిటరివారు మూడు సంవత్సరముల లోపు వయస్సు గల పిల్లలకు తప్ప డైరెక్టర్ డిప్యూటి లేక అసిస్టెంటు డైరెక్టర్ మెడికల్, హెల్తు సర్వీసు వారి నుండి సంతకముచేసి పరిమిట్లు పొందినవారికి ఈ క్రింద చూపబడిన స్టేషనులయందుయా ప్రణము చేయుటకు టికెట్లుఇచ్చుట ఇప్పటినుండి 1956 ఏప్రిల్ 13 వ తేది వరకు అమలులోనికి తెబడినది. 1955 సెప్టెంబరు 14 వ తేది నుండి కలరా ఇంజక్షను పొందినట్లు మెడికల్ ఆఫీసర్ లేక హెల్తు మెడికల్ ఆఫీసు లేక శానిటరి ఇనస్పెక్టర్ లేక ఎఫిడెమిక్ అసిస్టెంట్లు ప్రభుత్వ లేక స్థానికసంఘములలో సర్వీసు, కలవారినుండి దరఖాస్తులు పొందనియెడల టికెట్లు ఇవ్వబడవు.

లాక్సార్- డెహరాడూన్ సెక్షన్.	నజీబాబాద్ భేరీ- సెక్షన్.	హరిద్వార్ హృషీకేశ్ సెక్షన్.
లాక్సార్	బాలావలి	హరిద్వార్
బిజ్నాల్	రాయ్‌సి	రాయ్‌వాల
పఠ్రి	లాక్సార్	హృషీకేశ్
జ్వాలాపూర్	దాస్నా	
హరిద్వార్	లాన్‌దౌర	
రాయ్‌వాల	రూర్కి	
కాన్సరావ్		
దోమ్‌వాల		
హర్కీవాల		

సెంట్రల్ రైల్వే మీద పైన పేర్కొనబడిన స్టేషనులనుండి ప్రయాణము చేయు ప్యాసింజర్లు ఈ స్టేషనులకు టికెట్లు తీసుకొనుటకు ముందు కలరా ఇంజక్షనులు పొందినట్లు 1955 సెప్టెంబరు 14 వ తేది తరువాత పైన కోరబడిన వ్రాతరూపము సర్టిఫికెట్లు చూపింపవలెను.

విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల సమ్మె

హయిద్రాబాద్, మార్చి 28

ఘలాండి, షబ్బే బరాత్‌ల సందర్భంగా తమకు ప్రభుత్వం సెలవు నిరాకరించిన కారణంగా యీ నేల ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ కార్మికులు సమ్మెచేశారు.

ఈసందర్భంలో విద్యుచ్ఛక్తి శాఖ వర్కర్ల యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి ఒక ప్రకటన కావిస్తూ ప్రభుత్వ శాఖలన్నింటికీ సెలవు లభించి కార్మికులకు లభించకపోవడాన్ని విమర్శించారు. (యు- పి- ఐ)

రష్యా భాషా పాఠాలు త్వరలో 422, ముకరాంజాహీరోడ్ లోగల ఇండో - సోవియట్ రీడింగ్ రూంలో ప్రారంభమగును.

కన్నడ సాహిత్య పరిషత్తు యాభైమాన్యంలో బిదవకన్నడ గ్రంథాలయ మహానభ ఏప్రిల్ 29, 30 తేదీలలో బీదర్ జిల్లా భట్నాలాలో జరుగుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ పి. జి. పురాణిక్ అధ్యక్షత వహిస్తారు. పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శనానికి వ్యవసాయమంత్రి డా॥ చెన్నారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

పశు పక్ష్యాదులను, ఉదాహరణకు కొంగ, కోడె, పందికొక్కు తదితరమైన వాటిని అనుకరించే కదలికలు కూడా వుంటాయి. "రక్స్‌బొటోనా" (దిప్పటోపేతో నృత్యం) అనే ఒక ప్రత్యేకతతో కూడిన స్త్రీల నృత్యం వున్నది, దీనిలో నర్తకి ఊహాకల్పితమైన ఒక దిప్పటోమీద నూది, దారంతో పూలుకుడుతున్నట్లు చేయి కదిలిస్తూ, చివరకి దారాన్ని నోటితో కొరికినట్లు నటిస్తుంది. తర్వాత టోపీని ధరించినట్లు నటించి, ప్రేక్షకుల ముందు నృత్యం చేస్తుంది. "ఉస్మా" అనే నృత్యంలో నర్తకి ఊహాకల్పితమైన అద్దంముందు తన రూపాన్ని చూసుకుంటూ, తన తుదులను దువ్వుకొని జడవేసుకుంటున్నట్లు నటిస్తుంది. ప్రేక్షకుడిని తన అందాన్ని తిలకించ మన్నట్లుగా యిదంతా చేయబడుతుంది.

ఉజ్బెకిస్తాన్ ఖొరెజమ్ నృత్యాలలో తరుచు స్త్రీపురుషులు కలిసి నృత్యం చేసినప్పటికీ, ఉజ్బెక్ తాజిక్ నృత్యాలు విధిగా యువకుల చేత, యువతుల చేత వేరువేరుగా చేయబడతాయి. తాజిక్ నృత్యాలకు "డొయిరా" లేదా జాతీయ జంత్ర సమ్మేళనం ప్రక్క వాద్యంగా వుంటుంది.

ఉజ్బెక్, తాజిక్ నృత్యాలు సర్వత్రా ఆదరణను చూరగొన్నాయి. ఆ రిపబ్లిక్‌లలోని థియేటర్లు యీ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించే నృత్య నాటకాలను వేస్తున్నాయి. "డుగులా" అన్నది తజికిస్తాన్ యొక్క మొట్టమొదటి జాతీయ నృత్యనాటకం. తాజిక్ కళోత్సవం సందర్భంలో అది 1941 లో మాస్కోలో ప్రదర్శింపబడింది. తరువాత "లైలా మజ్నూ" అనే నృత్య నాటిక గఫార్ వాలామత్ జాదె చేత ప్రదర్శింపబడి, స్టాలిన్ బహుమానాన్ని పొందింది, "గుల్యాన్‌నామ్" "అక్ బెల్యాక్" అనేవి ఉజ్బెక్ నాట్యరంగంలోని ఉత్తమ నృత్య నాటకాలు. మధ్య ఆసియా రిపబ్లిక్కులు అన్నీకూడా వాటి నృత్యాలకు ప్రసిద్ధి గాంచాయి. తుర్క్‌మెన్, కిర్గిజ్ నృత్యాలు ఆయాప్రాంతాల ప్రజల జాతీయ లక్షణాలను చిత్రిస్తూ ప్రత్యేకతను కలిగి వుంటాయి. కాని యీ నృత్యాలన్నిటినీ వివరించాలంటే చాలా వ్యాసాలు వ్రాయవలసి వుంటుంది. సోవియట్ నృత్యనాటక కళా ప్రవీణులు సోవియట్ దేశజాతులన్నిటి నృత్యాలకు సంబంధించిన వివరాలను కష్టపడి సేకరిస్తున్నారు. ఈ పనిలో చలనచిత్రాలు అమూల్యమైన సహాయం చేస్తున్నాయి. సోవియట్ దేశంలోని వివిధ మండలాలలో ఒక ప్రాంతంవారు మరొక ప్రాంతంలో పరస్పరం తరుచు జరిపే పర్యటనలు గూడా ఇందుకు తోడ్పడుతున్నాయి.

వివిధ సోవియట్ జాతుల సంస్కృతులు పరస్పరం వాటిసంపదను వృద్ధి చేసుకుంటూండగా, అవి నూతనమైన ప్రత్యేక లక్షణాలను పొందుతున్నాయి. జీవితంలోని తదితర విషయాలవలెనే నృత్యాలు మారుతూ, అభివృద్ధి పొందుతూ, పరిపూర్ణత్వాన్ని పొందుతాయి. తమ జాతీయ లక్షణాలను పోగొట్టుకోకుండానే నూతన విన్యాసాలను చేర్చుకుంటాయి.

గ్రామ వార్తలు

సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు మహాసభ

సూర్యాపేట, మార్చి 28

నల్లగొండ డి-ఎస్-పి శ్రీ అబ్దుల్ సలాంగారి అధ్యక్షతన స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రప్రథమంగా ఈ తాలూకాలో సబ్ డివిజన్ పోలీసు మహాసభ దిగ్విజయంగా జరిగింది.

ప్రత్యేకంగా ఈ మహాసభ ప్రజలకు మరియు పోలీసుశాఖకు సన్నిహితత్వం చేకూర్చు నిమిత్తం జరుపబడింది. సబ్ డివిజన్ క్రిందయున్న సూర్యాపేట హుజూర్‌నగర్ తాలూకాల మొత్తం పోలీసు ఆఫీసర్లు మరియు వివిధ రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంలో అనేకమంది అజ్ఞాత వాసంలో నున్న నేరస్థుల ఆచూకీలను అరెస్టు చేయగలిగిన అనేక పోలీసు అధికారులకు కానిస్టేబుల్స్‌కు పోలీసువారికి ఆ చూకీలిచ్చి నేరస్థులను పట్టుకొనుటలో సహాయపడ్డ ప్రజలకు బహుమాన ప్రదానం చేశారు.

స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ గవ్వా అచ్యుతరెడ్డి మరియు హుజూర్‌నగర్ కాంగ్రెసునాయకులు శ్రీజి-యస్ రెడ్డిగారలు ఈ విధంగా అప్పుడప్పుడు సభలుజరిపి ప్రజలు మరియు ముఖ్యంగా పోలీసుశాఖవారు ఒకరి నొకరు అర్థం చేసికొని కలిసికట్టుగా పనిచేస్తే పారదర్శాలు పెంపొంది దక్కని అభివృద్ధి దేశంలో కలుగుతుందని ప్రజలు తప్పక పోలీసు వారితో సహకరించి నేరాల మరియు నేరస్థుల భోగట్టా ఇవ్వడంలో న్యాయంగా సహాయపడాలని అభ్యర్థించారు.

ఎ-ఎస్-పి శ్రీ కె-సి-కె రాజాగారి కృతజ్ఞతా సమర్పణతో సభదిగ్విజయంగా ముగిసింది.

పొగాకు ఉత్పత్తిదారుల సమావేశం

చినమడూరు, మార్చి 28

చినమడూరు, మార్చి 28

పొగాకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులవారి అధ్యక్షతన నర్నెట గ్రామశాంతియ పొగాకు ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశ[illegible] ఏకగ్రీవముగా ఎన్నుకోబడెను.

ఎమ్. చెన్నపురెడ్డిగారు (అధ్యక్షులు), ఎమ్. రామనారసింహారెడ్డిగారు (కార్యదర్శి), శంకరయ్య (కోశాధ్యక్షులు), జోగిరెడ్డిగారు (సభ్యులు), యాదవ భోజిరెడ్డిగారు, గాదె శౌరెడ్డి, రాజేశ్వరరావుగారు, బీరెడ్డి-మల్రెడ్డిగారు.

రెడ్డిగారి అధ్యక్షతన పొగాకు ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశము జరిగినది. దానిలో శ్రీ కె. లక్ష్మీనరస్యయ్యగారు కేంద్ర పొగాకు ఉత్పత్తిదారుల కార్యదర్శికూడా పాల్గొన్నారు- ఈక్రింది తీర్మానములు చేయబడినవి;

1. పొగాకు అమ్మకం విషయంలో ఈనాటి వత్సరంవరకు "నేరుహౌజు" పద్ధతి అవుచేయదలచినాము- రైతులేనరైన పద్ధతిలో పొగాకు కియారు చేయవలయును-

2- ధరల నిర్ణయాలు ఉత్పత్తిదారుల యిండ్లలోనే కావలయును- ధరలు చెల్లించిన తరువాతనే పొగాకు కొనుగోలు దారుతీసుకపోవలయును-

3- ధరల నిర్ణయము ప్రాంతీయ కమిటీల సమక్షమున జరుగవలయును. ప్రాంతీయ కమిటీలు ధరలు మరియు పోకు విషయములో జాగ్రత్త వహించవలయును-

4- యెవ్వటి కప్పుడే ధరలు మరియు కొనుగోలు వారి విషయములు కేంద్ర కార్యవర్గము ప్రాంతీయ కమిటీలకు తెలియచేస్తూవుండగలదు-

శ్రీ సిద్ధరామేశ్వరస్వామి రథోత్సవం

బిక్కనూరు, మార్చి 28

బిక్కనూరు రెయిల్‌స్టేషన్ నాగపూర్‌రోడ్డు సమీపమున మైలుదూరంలోనున్న శ్రీ సిద్ధరామేశ్వర దేవస్థానమునందు రథోత్సవము జరుగును- కార్యక్రమ వివరాలివి:

ఆదివారం ది. 14-1956 రోజున విఘ్నేశ్వరపూజ, కల్యాణఉత్సవము కార్యక్రమములు నందిపూజ భూదక్రపూజలు జరుగును. రాత్రి వీరభద్రునిప్రస్తావము, భద్రకాళిపూజ, వేకువ నాల్గు గంటలకు అగ్నిగుండము జరుగును. సోమవారం ది. 2-4-1956 రోజున మహాన్యాసపూర్వకముగా రుద్రాభిషేకము అలంకారము దేవి కుంకుమార్చన శ్రీ సిద్ధగిరిస్వామి సమాధి నివేదన ధ్వజారోహణము రాత్రి మహాంతు రుద్రధారుడై శ్రీ సిద్ధగిరి స్వామి నిపూజించి ఆలయము వద్దకు చేరును- రథోత్సవం జరుగును.

మంగళవారం ది. 3-4-1956 రోజున కుమారస్వామి భైరవదత్తాత్రేయ ఓంకారేశ్వర లింగముపూజలు, సేవతోటకు వెళ్ళును.

భారతదేశ నాటకరంగం

నాటకగోష్ఠిలో ప్రసంగాలు

న్యూఢిల్లీ, మార్చి 28

రెండవ నాటక కళా గోష్ఠిలో ప్రఖ్యాతనటుడు బాల్‌రాజ్ సహానీ మాట్లాడుతూ 20 వ శతాబ్దిలోనే నిర్విరామంగా పంజాబీ నాటకములు వచ్చుచున్నవని, అందుచే పంజాబీలు గర్వించదగ్గ విషయంఅని చెప్పారు- పంజాబీలు వ్రాసిన ఇంపైన వికాంకికలు పత్రికలలో ప్రచురింపబడ్డాయని ఆయనన్నారు. పంజాబీలు నాటకరంగంలో ముందడుగు వేస్తున్నారని, కేవలము వీరు కార్యరూపముగా సాధిస్తున్నారని ఆయన చెప్పారు.

సంగీత నాటికల విషయములో శ్రీ పి సాంబమూర్తిగారు పేర్లలో వ్రాస్తూ దక్షిణభారతములో ప్రచారము అవుతున్న సంగీత నాటికలు ఆడుటకు ప్రత్యేకనాటకరంగాలను నిర్మించాలనీ వానికి అవసరమయిన పరికరములనుగూర్చి వివరించారు. మామూలునాటకములకంటే ఈ సంగీతనాటకములు ఆడుట సినిమాతీయుట చాల కష్టమని అందుచే ఈ సంగీత నాటకములు సినిమాతీయుటకు శిక్షణ పొందిన గాయకనటవర్గము అనుభవముగల ఆర్కెస్ట్రా విద్వాంసులు, ప్రామాణికమైన ఆచారములు కలిగి యుండాలని ఆయనపేర్కొన్నారు. ఈ సంగీతనాటకములు ఎక్కువపేరు సంపాదించునని ఎందుచేత నన గా అందులో మిళితమైన వాద్యములు హాయినిగొల్పుతాయని ఆయనపేర్కొన్నారు-

భారత, పశ్చిమ దేశపుల నాటకరంగములను సర్వేచేసిన ప్రఖ్యాత విమర్శకుడు డా॥ ముల్క్ రాజ్ ఆనంద్ ఉపన్యసిస్తూ మొట్టమొదటలో హిందువులు నాటకరంగములను పశ్చిమవాసుల నాటక ఆచారములను గుడ్డిగా అలవరచుకున్నారని ఆయన అన్నారు. భారతదేశంలో నాటకకళ పెంపొందాలంటే, మొదట హిందూదేశములోని భాషలన్నియు మాట్లాడుట నేర్చుకోవాలని చెప్పారు. హిందూదేశానుసారంగా నాటక ప్రదర్శన అభినయ అనుభవము అభివృద్ధిచెందుటకు హిందూదేశ కేంద్ర ఆచారములను, పశ్చిమదేశపు అభినయము, మొదలైన ఆచారములు విభజన చేయాలని డా॥ ఆనంద్ చెప్పారు. సాంఘిక పౌరాణిక నాటకములలో మన అవసరమైన పునః పరిశీలన చేయాలని ఆయన అన్నారు.

(యు- పి- ఐ)

వెండి, బంగారు ధరలు

శ్రీనముద్రాల రాఘులుగారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్.
టెలిఫోనుం. 4890

హైదరాబాద్, మార్చి 28

బంగారం	104-4-0
ఆభోకబీక	104-12-0
నవరను	65-8-0
కండి 100 తులు	163-0-0
బిల్లర తు 1	1-13-6

నేడే చూడండి. నేడే చూడండి.

రమ్యమైన 2 వ వారం

విశాలాంధ్రంతటా విజయయాత్ర సాగిస్తున్న

ప్రతిభావారి

'ఏదినిజం?'

(తెలుగు)

దర్శకత్వం: బాలచందర్.

ఈ రోజు రెండు ఆటలు మాత్రం.
6-0 మరియు 0-30.
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు:
3-0, 6-0 మరియు 9-30,

ప్యారమౌంట్,
హైదరాబాద్.

సాగర్
హైదరాబాద్.

చౌదరి
వరంగల్.

(పూర్ణారిలీజ్)

రేపు సా॥ 3-30 గం॥

గొప్ప విడుదల.

వేలాది ప్రజలను ఆనంద పారవశ్యులచేయు పాటలు.

ఫిలిమ్‌స్థాన్ వారు సమర్పించు 'ముసీంజీ'

నటవర్గము:- నలినజైవంత్, దేవ్ ఆనంద్, నిరూపరాయ్, ప్రాణ్, అమిత, ఎస్.ఎల్. పూరి.
సంగీతము: ఎస్. డి. బర్మన్.
దర్శకత్వం: సుబోధ్ ముఖర్జి.

మనోహర్ సికింద్రాబాదు.

ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ విడుదల.

6 వ సంయుక్త వారము

ఇద్దరు స్త్రీలు ఒకే వ్యక్తిని ప్రేమించిరి.
సంఘము ఒకరిని గౌరవించును. మరియొకరిని దూషించెను.

బిమల్‌రాయ్ సమర్పించు

'దేవదాస్'

తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రసేన్.
సంగీతము:- యస్. డి. బర్మన్.

రాయల్ హైద్రాబాద్. & లిబర్టి హైద్రాబాద్.

సినీ కార్పొరేషన్ రిలీజ్-

Edited printed Published by N. NarothamReddy MA at the Golkonda publications Ltd Hyderab